# తొలి అక్షరం

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 204 పేజీలు - 09 మంగళవారం 17 జూన్ 2025


## అటవీశాఖ అధికారులపై తిరగబడ్డ ఆదివాసీలు

**తొలి అక్షరం/ములుగు జూన్16:** ఆదివాసీలు వేసుకున్న గుడిసెలను కూల్చించేందుకు వచ్చిన అటవీశాఖ అధికారులపై కర్రలు, కత్తులతో ఆదివాసీలు తిరగబడ్డ సంఘటన ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రొయ్యూరు సమీపంలోని సోమవారం చోటుచేసుకుంది. రొయ్యూరు గ్రామానికి చెందిన కొంతమంది ఆదివాసులు సమీపంలోని పోడు భూమిలో గత ఏడాది గుడిసెలు వేసుకున్నారు. తరచూ అటవీ శాఖ అధికారులు ఇబ్బంది పెడుతున్నప్పటికి తమకు నివాసానికి గుడిసెలు వేసుకున్నామని చెప్పుకుంటూ వచ్చారు. కాగా, సోమవారం ఉదయం సుమారు 60 నుంచి 80 మంది అటవీశాఖ అధికారులు, ఉద్యోగులు, 20 మంది పోలీసుల సహాయంతో అక్కడికి వెళ్లి గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారు. ఆదివా సులు అటవీశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి గుడిసెల కూల్చివేతను అడ్డుకున్నారు. కర్రలు, కత్తులతో తిరగబడ్డారు. గుడిసెల కూల్చివేత పాల్పడితే తాము ఆత్మహత్య చేసుకుంటామంటూ ఒకరు పెట్రోల్ మీద పోసుకునే ప్రయత్నం చేశాడు.

## నేటి నుంచే

# రైతు భరోసా అందచేత



- రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ
- ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ వర్తింపు
- సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్16:** తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రైతు భరోసాకు సంబంధించిన నగదు.. రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 16వ తేదీ హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 17వ తేదీ.. మంగళవారం నుంచి రైతు బ్యాంక్ ఖాతాల్లో.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారాయన. ఎకరాలతో సంబంధం లేకుండా.. అంటే ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేశారు సీఎం. ఎకరాలకు సీలింగ్ అంటూ ఏమీ లేదని.. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఒకే విడుతలో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. మంత్రులంతా గ్రామాల బాట పట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న జిల్లాల్లో స్థానిక మంత్రులు, ఇన్ చార్జి మంత్రులు కోఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ నెల చివరి వరకు ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు.

మిగతావి 2లో

## మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం: మోడీ



**తొలి అక్షరం/సైప్రస్, జూన్ 16:** సైప్రస్‌కు భారత్ అత్యంత విశ్వనీయ దేశమని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తెలిపారు. మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం అని అన్నారు. సైప్రస్ దేశం నుంచి ప్రధాని మీడియాతో మాట్లాడుతూ.. సైప్రస్‌కు యూరోపియన్ యూనియన్ అధ్యక్ష పదవి అవకాశం రావడంపై భారత్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. సైప్రస్ నాయకత్వంలో యూరోపియన్

మిగతావి 2లో

## బీఆర్ఎస్ వందేళ్ల

# విధ్వంసం

- సిరిచేసేందుకు రోజుకు 18గంటల కష్టం
- రైతునేస్తం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి
- రైతులకు కాంగ్రెస్‌తో విడదీయరాని బంధం ఉందన్న భట్టి




**తొలిఅక్షరం/రంగారెడ్డి,జూన్16:** రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 1500 మంది రైతులు పాల్గొన్నారు. యూనివర్సిటీ ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రైతులతో ముచ్చటిం చారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి

మిగతావి 2లో



## కాళేశ్వరంతో ఏమాత్రం

# ఉపయోగం లేదు

- ఎంతమాత్రం ఇది పనికి వచ్చే ప్రాజెక్ట్ కాదు
- గతంలోనే దీనిపై బిజెపి స్పష్టత ఇచ్చింది
- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక కూడా తెలిపింది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్16:** కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు.

మిగతావి 2లో

## దేశంలో 15 ఏళ్ల తర్వాత జనగణనకు

# నోటిఫికేషన్

- విడుదల చేసిన హోంశాఖ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 16:** దేశంలో 15 ఏళ్ల తర్వాత చేపట్టబోయే జన గణనకు సంబంధించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో జనాభా లెక్కింపు ప్రక్రియ సోమవారం నుంచి అధికారికంగా ప్రారంభమైనట్లయ్యింది. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరిసారి 2011లో దీన్ని చేపట్టారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ ప్రక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఈ క్రమంలోనే జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని దేశవ్యాప్తంగా డిమాండ్ పెరగడం, కొన్ని రాష్ట్రాల్లో స్థానిక ప్రభుత్వాలు పూర్తి

మిగతావి 2లో



## స్థానిక ఎన్నికలపై ముందే

# ఎలా చెబుతారు

- మంత్రి పొంగులేటి వ్యాఖ్యలపై పిసిసి చీఫ్ అసహనం

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్16:** స్థానిక సంస్థల ఎన్నికలపై రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల అంశంతో ముడిపడి ఉన్న ఈ ఎన్నికల విషయంలో మంత్రి పొంగులేటి ప్రకటన చేయడాన్ని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు. ఈ తరహా అంశాలను కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, వాటిని ముందుగానే మీడియాకు వెల్లడి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. ఒక మంత్రిత్వ శాఖ పరిధిలోని అంశంపై వేరొకరు మాట్లాడడం అనవసరమైన మాట్లాడ్డం ఏంటని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మండిపడ్డారు. అంతేకాదు, ప్రస్తుతం కోర్టు పరిధిలో

మిగతావి 2లో

## ఎన్నిసార్లైనా విచారణకు

# వస్తా...

- రేవంత్‌కు దమ్ముంటే లైవ్‌డిటెక్టర్‌కు సిద్ధమా..?
- అక్రమ కేసులతో ప్రశ్నించేతత్వాన్ని ఆపలేరు
- జైలు.. కేసులు మాకు కొత్తకాదు..
- ప్రజలే రేవంత్‌కు గుణపాఠం చెప్తరు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్16:** అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల కంటే.. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడంలో శ్రద్ధ చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి మీకు ధైర్యం ఉంటే లైవ్‌డికెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి చెప్పుకోవడానికి చేసిందేమీ లేదని, విచారణలు.. కమిషన్లు అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. తమకు చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని.. ఎన్నిసార్లు విచారణకు పిలిచినా

మిగతావి 2లో

## స్థానిక ఎన్నికలపై

# త్వరలోనే స్పష్టత

- జైలుకు పోవాలన్న తొందరలో కెటిఆర్
- మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/ములుగు,జూన్16:** స్థానిక ఎన్నికల నిర్వహణపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందనిరాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సోమవారం నిర్వహించిన కార్యకర్తల మీటింగ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల విషయంలో త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. నాలుగు నుంచి ఐదు రోజుల్లో పూర్తి వివరాలు బయటకు వస్తాయి. నోటిఫికేషన్ గురించి ఇప్పటివరకు ఎవరూ అధికారికంగా ప్రకటన చేయలేదు. అలాగే తాను కూడా ఎటువంటి తప్పుడు ప్రకటన ఇవ్వలేదు.. నా మాటల్లో మార్పు లేదని స్పష్టతనిచ్చారు. ఈ అంశంపై పూర్తి అవగాహన వచ్చే అవకాశముందని మంత్రి తెలిపారు. ఎన్నికలపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగుతామని, అన్ని వర్గాలను ప్రతినిధ్యం కలిగించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఇది ఇలా ఉండగా.. మంత్రి సీతక్క మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే కేటీఆర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. కేటీఆర్ జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారు.. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని మా సీఎంను రెచ్చగొడుతున్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉంది.. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకుంది.. నేను వెనకబడ్డా అని కేటీఆర్ కూడా జైలుకు వెళ్లే పథకం

మిగతావి 2లో

# మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం: మోడీ

(మొదటి పేజీ తరువాయి)

మరింత మెరుగైన సంబంధాలు ఏర్పడతాయని, భద్రతా మండలిలో భారత్ కు శాశ్వత సభ్యత్వం కోసం సైప్రస్ యూరోపియన్ యూనియన్ మద్దతు ఇస్తుందని ఆశిస్తున్నామన్నారు. సైప్రస్ పర్యటన సరికొత్త అధ్యాయం లిఖించేందుకు సువర్ణావకాశం అని మోడీ చెప్పారు. ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలన ద్వైపాక్షిక సంబంధాలకు పునాది అని భారత్- సైప్రస్ సంబంధాలు ఉన్నత శిఖరాలకు చేరుకుంటాయని మోడీ పేర్కొన్నారు.

# దేశంలో 15 ఏళ్ల తర్వాత జనగణనకు నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి)

చేయడంతో కుల గణనకూ కేంద్రం సిద్ధమైంది. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మొత్తంగా రెండుదశల్లో జనాభాను లెక్కించనున్నారు. 2027 మార్చి 1వ తేదీ నాటికి జనగణన పూర్తి కానుంది. మంచు ఎక్కువగా ఉండే 'కేంద్రపాలిత ప్రాంతాలు జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌తో సహా హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో 2026 అక్టోబరు 1 అర్ధరాత్రి వరకు జనగణనను నమోదు చేయనున్నాం. ఇవి కాకుండా దేశవ్యాప్తంగా మిగతా ప్రాంతాలన్నింటి లో 2027 మార్చి 1 నాటికి జనాభా లెక్కను పూర్తి చేయనున్నాం' అని హోంమంత్రిత్వ శాఖ ఆ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. ఇది మొత్తంగా 16వ, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన. ఈసారి జన గణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు తెలిపింది.

# స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న వివాదాస్పద అంశాలపై మాట్లాడేటప్పుడు మంత్రులు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అలాంటి సున్నితమైన విషయాలను మీడియా ముందుకు తీసుకురావడం పట్ల పార్టీ అధిష్ఠానం అసహనం వ్యక్తం చేసింది. ఈ తరహా ప్రకటనలు పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉన్నందున పార్టీతో సంప్రదించకుండా ఏ విధమైన ప్రకటనలు చేయొద్దని టీపీసీసీ చీఫ్ మంత్రులకు సూచించారు. ప్రతి మంత్రి తమ శాఖ పరిధిలోని అంశాల పట్ల మాత్రమే స్పందించాలని, కోర్టు పరిధిలో ఉన్న విషయాలపై మాట్లాడేటప్పుడు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని టీపీసీసీ చీఫ్ ప్రభుత్వ మంత్రులను కోరారు.

# జాయినింగ్ ఆర్డర్ కోసం 20వేలు డిమాండ్

## - ఎసిబికి చిక్కిన ములుగు డిఇవో

**తొలి అక్షరం/ములుగు,జూన్16:** జిల్లాలో అవినీతి నిరోధక శాఖ దాడు చేసింది. ములుగు జిల్లా డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కన్నాయిగూడెం మండలం, లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఓ ఉద్యోగి జాయినింగ్ ఆర్డర్ కోసం డీఈఓ కార్యాలయంలో 20 వేల రూపాయలు లంచంగా డిమాండ్ చేసినట్లు సమాచారం. ముందస్తు సమాచారం మేరకు ఏసీబీ అధికారులు రైడ్ నిర్వహించారు. ఈ సమయంలో డీఈఓ పాణిని, జూనియర్ అసిస్టెంట్ దిలీప్ లు బాధితుడి నుండి 20 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీనితో ఏసీబీ అధికారులు ఇద్దరినీ అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ప్రస్తుతం ములుగు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలో ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. డీఈఓ కార్యాలయంలో లంచం వంటి వ్యవహారాలు వెలుగులోకి రావడం స్థానికంగా కలకలం రేపింది.

# బండిపై ఎన్నికల కేసు కొట్టివేత

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్16:** కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో ఊరట కలిగింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ పోలీస్‌స్టేషన్‌లో ఆయనపై నమోదైన కేసును న్యాయస్థానం కొట్టివేసింది. 2021 నవంబర్ 15న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ర్యాలీ నిర్వహించారు. అనుమతి లేకుండా భారీ వాహనాలతో కాన్వాయ్ నిర్వహించారని ఎన్నికల అధికారి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉండగా.. తాజాగా హైకోర్టు కొట్టివేసింది.

# నేటి నుంచే రైతు భరోసా అందచేత

(మొదటి పేజీ తరువాయి)

ఇదిలావుంటే రైతు భరోసా నిధులను రేవంత్ ప్రభుత్వం ఇవాళ(సోమవారం) విడుదల చేసింది. రైతు నేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఉద్ఘాటించారు. రైతు భరోసా వేయగానే విస్తృత ప్రచారం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. 18 నెలల్లో రైతాంగం కోసం రూ.లక్ష కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. రుణమాఫీ చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రైతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. వరి సాగు వేస్తే ఉరి వేసుకోవాల్సిందేనని మాజీ సీఎం కేసీఆర్ గతంలో చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రైతు పండించిన చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు గెలవాలంటే రైతన్నల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉండాల్సిందేనని.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

అన్నదాతల అందరి ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా డబ్బు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు పంట పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా వేస్తామని అన్నారు. రైతుల కోసం ప్రతి సంవత్సరం రూ. 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్, వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం ఉందని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పంట పరిహారం గురించి ఎందుకు పట్టించుకోలేదని మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మంగలవారం నుంచే రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా వేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎంత కష్టమైనా వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని అన్నారు. దేశంలో నంబర్‌వన్‌గా తెలంగాణ రైతులను నిలిపే బాధ్యతను రేవంత్ సర్కార్ తీసుకుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొ న్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1600 రైతువేదికల్లో సీఎం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రత్యక్ష ప్రసారం చేసింది. ఈ సందర్భంగా సిఎం మాట్లా డుతూ..బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేళ్లు కోలుకోలేనిదన్నారు వాళ్లు చేసిన తప్పులు సరి చేయడానికి రోజుకు 18 గంటలు పనిచేస్తు న్నామని చెప్పారు. రైతులను కాదనుకున్న వారు అధికారంలోకి రాలేరని చెప్పారు. రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల కుర్చీలు పదిలంగా ఉంటాయన్నారు. సర్పంచ్ నుంచి సీఎం వరకు ఏ పదవి రావాలన్నా రైతులకు అండగా నిలవాల్సిందేనని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని అన్నారు. 18 నెలలుగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వీధి నాటకాలు ఆడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది. బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేల్లు కోలుకోలేనిది. రైతు రుణమాఫీపై మాట నిలబెట్టుకున్నాం.గత పాలకులు వరి వేస్తే ఉరి అన్నారు. మేం వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇస్తున్నాం. రైతును రాజును చేయడమే కాదు..వ్యవసాయాన్ని పండుగ చేస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తున్నాం. మద్దతు ధరతో ధాన్యం కొంటున్నాం. సన్న వడ్లతో పేదల కడుపు నింపుతున్నాం. దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. సర్పంచ్ లకు గత ప్రభుత్వమే బకాయి పడింది. గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తున్నాం . రైతుల కోసం ఇప్పటి వరకు లక్ష కోట్లు ఖర్చు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రైతు భరోసా,రుణమాఫీ, రైతుల సమస్యలు,సన్నవడ్ల బోనస్ పై రైతులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా సన్న బియ్యం,రైతు భరోసా,బోనస్ పై ఆనందం వ్యక్తం చేశారు. ఇవాళే రైతు భరోసా నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎకరాల వారీగా కాకుండా అర్హులైన వారందరికీ ఒకేసారి రైతుభరోసా ఇస్తామన్నారు. ' 1 కోటి 49 లక్షల 35 వేల ఎకరాలకు రైతు భరోసా నిధులు వేస్తాం. పరిమితి లేకుండా అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా ఇస్తున్నాం. ఎన్నికరాలు ఉన్నా అన్ని భూములకు సాయం అందజేస్తాం. 9 రోజుల్లోనే అందరికీ రైతుభరోసా పూర్తి చేస్తాం' అని భట్టి తెలిపారు. కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని సంబంధం ఉందన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నాను. హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని అగ్రి వర్శిటీలో రైతు నేస్తం ప్రారంభం సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే రుణమాఫీ,మద్దతు ధర, బోనస్,. కాంగ్రెస్ అంటేనే ఉచిత కరెంట్. కాంగ్రెస్ కు రైతులకు విడదీయరాని సంబంధం ఉంది. 1034 వేదికల్లో రైతు నేస్తం ప్రోగ్రాం. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేశాం. అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేశాం. రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టపోతే రైతులకు పరిహారం ఇవ్వలేదు. ఐదేళ్లలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. ఆర్థిక పరమైన ఇబ్బందులున్నా ఒక్క పథకాన్ని ఆపలేదు. సీఎం రేవంత్ రైతు భరోసా నిధులు ఇక్కడి నుంచే రిలీజ్ చేస్తారు. ఎన్ని ఎకరాలున్నా వ్యవసాయ యోగ్యమైన భూములకు పూర్తి స్థాయిలో రైతు భరోసా ఇస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. 9 రోజుల్లో ప్రతి రైతులందరి ఖాతాలో డబ్బులు పడతాయని చెప్పారు.

# కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సీబీఐ విచారణపై మొహం మార్చుకుందని వ్యాఖ్యానించారు. అలాగే బీసీ గణనపై మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం తర్వాత తొలిసారి బీసీ జనాభా సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు. జనగణనలో వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం సమయం తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగాలే కానీ తూతూ మంత్రంగా కాకూడదని హితవు పలికారు. అన్ని స్థానాల్లో బీజేపీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టులో బీజేపీ పిటిషన్ వేసిందని, అది పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సీబీఐకి కేసు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తమ ఫోన్లను ట్యాప్ చేశారన్నది హైకోర్టుకు ఇచ్చిన ప్రభుత్వ నివేదికలో కూడా ఉందని వెల్లడించారు. అలాగే గోదావరి జలాల విషయంపై రాష్ట్రాల మధ్య సంప్రదింపులు జరిపి పరిష్కారం వెతుకుతామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలన్నది ఆయన అభిప్రాయం. రెండు రాష్ట్రాల ప్రజలు 'మనవారే' అనే భావనతో కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ గతంలో 'బేసిన్లు లేవు, భేషజాలు లేవు' అని అన్నారని, ఇప్పుడు మాత్రం ఆయనే మౌనంగా ఉన్నారని విమర్శించారు. మూడు టీఎంసీలు పోతున్నా, కేసీఆర్ తన ఫార్మ్‌హౌస్‌లో నిద్రిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు ఈ రెండు పార్టీలను తిరస్కరించారని అన్నారు. ఇక కేసీఆర్ ప్రభుత్వం గతంలో మెడికల్ కాలేజీల కోసం దరఖాస్తు చేయలేదని, మౌలిక వసతుల లోపం కారణంగా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. కొత్త ప్రభుత్వంపైనా ఇదే పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు. ఇక తాజాగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆయన పార్టీ కార్యకర్త. పార్టీ కోసం త్యాగాలు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. అయినా, ఆయన చెప్పిన మాటలపై పార్టీ లోపల చర్చిస్తామని చెప్పారు. చివరిగా హింస ద్వారా మార్పు రాదని, ఆయుధాలను వదిలి పెట్టి శాంతి మార్గాన్ని అనుసరించాలని మావోలను కోరారు. ప్రజాస్వామ్యంలో మార్పు హింసతో కాదు, చర్చతో సాధ్యమవుతుందని అన్నారు.

# ఎన్నిసార్లైనా విచారణకు వస్తా...

(మొదటి పేజీ తరువాయి)

వస్తానని చెప్పారు. తెలంగాణ కోసం ఇప్పటికే జైలుకు వెళ్లొచ్చానని, మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది లేదని తేల్చిచెప్పారు. ఏసీబీ విచారణకు హాజరయ్యేందుకు తెలంగాణ భవన్ నుంచి బయల్దేరే ముందు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'నిజం నిలకడ మీద తెలుస్తుందని, చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని తెలిపారు. కాబట్టే ఏసీబీ విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వస్తామని చెప్పారు. విచారణకు పిలవడం ఇది మూడోసారని.. మూడుసార్లు కాదు.. 30 సార్లు అయినా విచారణకు వస్తానని అన్నారు. మా మీద కేసులు బనాయించి మమ్మల్ని ఇబ్బంది పెట్టి, కమిషన్లు వేసి మమ్మల్ని వేధించినంత మాత్రాన ప్రజల తరఫున ప్రశ్నించకుండా బంద్ చేస్తామనుకుంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకం అజ్ఞానం అవుతుంది తప్పా ఇంకొకటి కానేకాదని ధ్వజమెత్తారు. కేసీఆర్, హరీశ్‌రావును కాళేశ్వరం కమిషన్ల ముందు కూర్చోబెట్టారు. వారిని కమిషన్ ముందు కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నన్ను మళ్లీ ఏసీబీ విచారణకు పిలిచి రాక్షస ఆనందం పొందుతున్నారని, అవసరమైతే నన్ను అరెస్టు కూడా చేస్తారు కావచ్చు అని అనుమానం వ్యక్తంచేశారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కూడా జైలుకు వెళ్లొచ్చా... ఫార్ములా ఈ రేసులో తెలంగాణను ప్రపంచంలో నంబర్ వన్ చేశామని గుర్తుచేశారు. మీరు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు నెరవేర్చే వరకు మేము ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మీరు ఇచ్చిన 420 హామీలు, దొంగ ఆరు గ్యారెంటీలు, మీరిచ్చిన డిక్లరేషన్లను అమలుచేయాల్సిందేనని డిమాండ్‌చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తోందని సంకేతాలు వస్తున్నాయని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదని అన్నారు. ఏదో ఒక కమిషన్, ఎంక్వయిరీ అంటూ కాలయాపన చేస్తున్నాడు. కాంగ్రెస్, బీజేపీ దొంగనాటకాలు, దొంగ బాగోతం అంతా తెలంగాణ ప్రజలకు అంతా అర్థమయింది. ఒక కేసు కాదు ఇంకా వెయ్యి కేసులు పెట్టినా మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాం. మాలో ఒకరిద్దరినీ జైలులో పెట్టొచ్చు. కానీ లక్షలమంది కేసీఆర్ సైన్యాన్ని టచ్ చేసే ధైర్యం మీకు లేదని కేటీఆర్ అన్నారు.

# స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

(మొదటి పేజీ తరువాయి)



రచించాలని అనుకుంటున్నాడు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నాడు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలను కుంటున్నాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి.కేటీఆర్‌కు జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని సీఎం రేవంత్ రెడ్డిని రెచ్చగొడుతున్నారని అన్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉందని తెలిపారు. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకున్నారని.. తాను వెనకబడ్డానని భావించి కేటీఆర్ కూడా జైలుకు పోయి పథకం రచించాలని అనుకుంటున్నారని సెటైర్ విసిరారు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలని అనుకుంటున్నారన్నారు. తోడేళ్ళలా దోచుకుని... ఇప్పుడు వినయం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. 'కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు .. మా సీఎం పౌరుషంతో మాట్లాడుతున్నారు' అని అన్నారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని తెలిపారు. ఈరోజు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఐసీసీసీలో జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాగా.. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు మాజీ మంత్రి కేటీఆర్. విచారణకు ముందు కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇప్పటికి మూడు సార్లు విచారణకు పిలిచారని, ముప్పైసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానన్నారు. తనను ఏసీబీ విచారణకు పిలిచి రాక్షసానందం పొందుతున్నారని, అవసరమైతే తనను అరెస్ట్ కూడా చేయొచ్చంటూ వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ తనకు జైలు, కేసులు కొత్తేమీ కాదని తెలంగాణ ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లి వచ్చానంటూ మాజీ మంత్రి ట్వీట్ చేశారు. జైలు గురించి కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి సీతక్క సెటైరికల్ కామెంట్స్ చేశారు.

# బిజపి కార్యాలయం ముందు ధర్నా చేయండి

- నిధుల కోసం కిషన్ రెడ్డిని నిలదీయండి
- బిజెపి కార్పోరేటర్ల ధర్నాపై మంత్రి పొన్నం విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్16:** బిజెపి కార్పోరేటర్లు సమస్య పరిస్కారం కోసం వెళ్లి బిజెపి కార్యాలయం వద్ద ధర్నా చేయాలని హైదరాబాద్ లోని జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు నిర్వహించిన ధర్నాపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. నిధులను కూడా కిషన్ రెడ్డి వద్ద నిలదీయాలని అన్నారు. జీహెచ్ఎంసీ అభివృద్ధిపై బీజేపీ చేస్తున్న విమర్శలను మంత్రి ఖండించారు. ఈ విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీజేపీ నేతలు ధర్నా చేయాల్సింది జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు కాదు.. హైదరాబాద్ నగరం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలని మండిపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా తెచ్చేందుకు ప్రయత్నించకుండా బీజేపీ నాయకులు రాజకీయ స్టంట్లు వేయడం సరికాదని విమర్శించారు. నగర అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా కేంద్ర ప్రభుత్వం మారిందని, దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వైఫల్యమే కారణమని తెలిపారు. జీహెచ్ఎంసీ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఈ విధమైన రాజకీయాలు చేయడం కన్నా, కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తే మేము కూడా వస్తాం అని మంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ అభివృద్ధికి అందరం కలిసి నిధులు తీసుకురావాలన్న మంత్రి, ఈ విషయాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని అన్నారు. నగర అభివృద్ధి మా బాధ్యత. రాజకీయాలు దానికి అడ్డుకావద్దు అని హెచ్చరించారు. మొత్తంగా కేంద్రం నుండి నిధులు తీసుకురావడానికి బీజేపీ నాయకులు తమ సొంత నేత కిషన్ రెడ్డిపై ఒత్తిడి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# కాంగ్రెస్‌తోనే పేదల ఇంటి కల సహకారం అవుతుంది

● పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావు- హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండజూన్ 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల సహకారం అవుతుందని పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి లు అన్నారు. నెక్కొండ దీక్షకుంట,గొల్లపల్లి, అమీన్ పేట ,గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. పేద ప్రజల సంక్షేమమే గేయంగా పనిచేసిన ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరు సాయి కృష్ణ ,లౌడియా తిరుమల్,మాదాటి శ్రీనివాస్, కుసుమ చెన్నకేశవులు , మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, చల్లా పాపిరెడ్డి, దీక్షకుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెర్గు కుమార స్వామి, పులి నవీన్ రాంబాబు, అమీన్ పేట మాజీ సర్పంచ్ యాకయ్య,మాజీ ఎంపిటిసి పులి బాబు, డెక్క సాంబరాజు, గొల్లపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాదావత్ ప్రశాంత్,బంగారు, మల్లేష్ జవహర్లాల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెసు ప్రజాప్రభుత్వం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు టౌన్ ద్వారకా నగర్ 4వ వార్డులో ఇందిరమ్మ పేదింటి కల నెరవేరింది. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడం రాజబోయిన అనూష అశోక్ రాజు నివాసం కోసం ముగ్గు పోయడం జరుగుతున్నది. సీఎం రేవంత్ రెడ్డికి మరియు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు టౌన్ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, టౌన్ కాంగ్రెస్ మత్స్యశాఖ అధ్యక్షులు బరిగే శ్రీనివాస్ ముదిరాజ్, ఏడవ వార్డు అభ్యర్థి కాసుల భాస్కర్, నవీన్, జావిద్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

● పేదోడి జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం ● ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టా పత్రాలు పొందిన మొదటి దశ లబ్ధిదారులు గంజి రమణ భర్త ఎల్లారెడ్డి మరియు బుగ్గ సుశీల భర్త సత్యనారాయణలు భూమి పూజ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రఘునాథ రాజు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండురంగయ్య గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య , జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్ , మోటకొండూరు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూకంటి మధు , ఆరెగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు పెరబోయిన కార్తీక్ , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లతీఫ్ , రెడ్డి సంఘం అధ్యక్షులు అన%శీ%తుల తిరుమలరెడ్డి , మాజీ వార్డు సభ్యులు బీరకాయల మల్లేష్ , యువజన నాయకులు అద్దమ డుగు నాగరాజు,వస్పరి శ్రీకాంత్, కొల్లూరి హరిబాబు , మోటే మల్లేష్, గణేష్, వాస్తు ప్లానర్ శ్రీనివాస్ యాదవ్, కారోబార్ బుగ్గ శ్రీశైలం మరియు గ్రామ ముఖ్య నాయకులు కలిసి పాల్గొనడం జరిగింది . మొదటి దశలో మండల కేంద్రానికి 35 మందికి ఇండ్లు మంజూరు అయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరిగింది. లబ్ధిదారుల ఇండ్ల భూమి పూజలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందనీ లభిదారులు సంతోషం వక్తం చేస్తున్నారు. రెండో దశ వచ్చే నెలలో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఇండ్లు మంజూరు జరుగుతుందని తెలియజేస్తున్నాము. మొదటి దశలో రాని వ్యక్తులు అధైర్య పడవద్దని ప్రజా పాలన ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిరంతర ప్రక్రియ ద్వారా అర్హులైన ప్రతి ఒక్క పేదవాళ్ళకి ఇస్తామని తెలియజేస్తున్నాము.ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రజా పాలన ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నందుకు ప్రజలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.



# ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

● నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 16:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణం బీసీ కాలనీ లో మల్లేపక రజిత నూతనంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల కు ముగ్గు పోసి వారికీ ఇండ్ల పట్టా అందచేసిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణం అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి వెంకటసుబ్బారెడ్డి, కుసుమ చెన్న కేశవులు, ఎస్టి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్యా తిరుమల్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, ఈదునూరి సాయికృష్ణ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామరాపు శిరీష –రాము, గుంటుపల్లి ప్రభాకర్ రావు ముప్వ వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తోటి స్నేహితురాలు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన 2009 -10 బ్యాచ్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009 - 10 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు తోటి స్నేహితురాలు బట్టు గంగమ్మ వారి భర్త భరత్ గత నాలుగు సంవత్సరాల క్రితం తల వెనుక భాగంలో రక్తం గడ్డకట్టి దాంట్లోనే పక్షవాతం రావడంతో కుడి వైపు కాలు చెయ్యి రెండు పడిపోయి నాలుగు సంవత్సరాల నుంచి ఇబ్బందులు పడుతూ కుటుంబ భారాన్ని మోస్తూ భర్త పిల్లలతో ఆర్థిక సమస్యలతో జీవితాన్ని కొనసాగిస్తుంది. ఈ విషయం తెలుసుకున్న సహవిద్యార్థులు (2009–2010 ) పదవ తరగతి మిత్రులందరి సహాయం మేరకు సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి 20,000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు మల్లం నవీన్, తవిటి రాజు, వెంకటేష్, రాజు, ప్రభాకర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కూరెళ్ల బడిబాటలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజు బడిబాటలో భాగంగా జరిగిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు బిజెపి జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాలు మిర్యాల దామోదర్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్ పాల్గొన్నారు. వారు ఇరువురు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యను ప్రభుత్వం అందిస్తున్నది . కాబట్టి మన గ్రామంలో పిల్లలందరూ మన ఊరు పాఠశాలలోనే చదువుకోవాలని , ఎక్కువ సంఖ్యలో పాఠశాలలో విద్యార్థులను జాయిన్ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం అని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో బండి ఉప్పలయ్య, సుదగాని లక్ష్మణ్, బోయిన మచ్చ గిరి, బోయిని నాగరాజు, కందుల సంతోష్ ,బోయిన్ శ్రీను ,కడెం నవీన్, ఉపాధ్యాయులు మౌనిక, ఆనంద్ మరియు హై స్కూల్ ఉపాధ్యాయులు కొంతం శ్రీను, జానయ్య, సురేందర్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దత్తాయపల్లి రైతు వేదికలో దూరవాణి ద్వారా సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి రైతు వేదిక యందు రైతు భరోసా గురించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో ముఖా–ముఖి (ప్రత్యక్ష ప్రసారం) మరియు రాష్ట్ర వ్యాప్తంగా 1031 వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం నాడు నిర్వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో రైతులకు 2 లక్షల రూపాయల రైతు రుణ మాఫీతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతు బిడ్డగా పేరు తెచ్చుకున్న మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దత్తాయపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పుల మల్లేష్, నాయకులు,రైతులు, వీసం రాజయ్య, ద్యానబోయిన బొందయ్య,ధ్యానబోయిన వెంకటేశం, ధ్యానబోయిన రమేష్,గొప్ప రాంరెడ్డి మరియు రైతులు ప్రజలు పాల్గొన్నారు.





# జర్నలిస్ట్ రామకృష్ణను పరామర్శించిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** సీనియర్ పాత్రికేయులు,టి యు డబ్ల్యూజె హెచ్ 143 జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిఆర్ఓ దుడుకు రామకృష్ణ ఇటీవల బైక్ పై వెళ్లే క్రమంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకొని వెంటనే సోమవారం రోజున వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా. అనంతరం వారు మాట్లాడుతూ ఆయన త్వరగా కోలుకోవాలని భగవంతుని కోరుకున్నారు.

# బట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు

- తెలిపిన యూత్ కాంగ్రెసు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఇంజ నరేష్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇంజ నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు విట్టల్ నాయక్, ప్రజా భవన్లో వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# భూభారతి సదస్సులో ప్రభుత్వ స్థలాలకు హద్దులు నిర్ణయించాలని వినతి

- అందచేసిన బిజెపి పార్టీ గ్రామ శాఖ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** యాదాద్రి మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో సోమవారం భూ భారతి సదస్సులో గుడి,బడి, ప్రభుత్వ స్థలాలను అసెస్మెంట్ చేసి హద్దులు నాటాలని అక్రమణలకు గురికాకుండా చేయాలనీ మోత్కూర్ ఎమ్మార్వో పసల జ్యోతికి భారతీయ జనతా పార్టీ తరఫున మెమొరండం ఇవ్వడం జరిగింది.

# కొలనుపాకలో భూభారతి రెవెన్యూ సదస్సు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సోమవారం రోజున భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సదస్సుకు మొత్తం 241 దరఖా స్తులు రావడం జరిగినది. రేపు భూభారతి రెవెన్యూ సదస్సు టంగుటూరు గ్రామంలో నిర్వహించబడును అని మండల తహశీల్దార్ అంజనేయులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## చాడ క్లస్టర్‌లో రైతు నేస్తం ప్రారంభోత్సవం

### - ముఖ్య అతిథిగా పిఏసిఎస్ వైస్ చైర్మన్ గంధమల్ల జహాంగీర్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం చాడ క్లస్టర్ లో రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా ముఖ్య అతిథిగా పిఏసిఎస్ వైస్ ఛైర్మెన్ గందమల్ల జహంగీర్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చందు క్యాసగల్ల, అధికారులు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

### - అందచేసిన కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ హరిదీప్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పిట్టల వెంకటేష్ గతవారం క్రితం కూనూరు దగ్గర బైక్ యాక్సిడెంట్ జరిగింది కాలు విరిగిపోవడంతో హైదరాబాదులోని కాకతీయ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఇట్టి విషయాన్ని తెలుసుకుని కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ హరిదీప్ రెడ్డి అతన్ని హాస్పిటల్లో పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఉప్పల మత్స్యగిరి, కందుల సంతోష్, మారుపాక ఐలయ్య, ఉప్పల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధమిక పాఠశాలల్లో నోటు పుస్తకాల పంపిణీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** యాదాద్రి జిల్లా ఆత్మకూరు(ఎం)లోని 18 ప్రాథమిక పాఠశాలల్లో 410 మంది విద్యార్థులకు సుమారు లక్ష రూపాయల విలువ గల నోటు పుస్తకాలు పంపిణీ చేసిన వివిన్ ఎంటర్ప్రైజెస్ అధినేత పుల్లాయాగూడెం గ్రామస్తులు తడిసిన మ ల్లారెడ్డి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు.

## తాటిపాముల పవిత్రను సన్మానించిన ఉపాధ్యాయులు

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 16:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదివి మహబూ నగర్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసిన సందర్భంగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సన్మానం చేయడం జరిగింది పధాన ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి, సత్తిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,రవికుమార్, సి నారాయణ రెడ్డి, యాదగిరి ,ఉమా పారిజాత ,హేమలత ,స్వప్న రేణుక,, జ్యోతి, పాల్గొన్నారు



## కేశంపేట్‌లో ఉద్యమకారిణి , వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపనకై భూమి పూజ

- కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 15:** రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండల కేంద్రంలో ఉద్యమకారిణి , వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపనకై కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల రజక సంఘం నాయకులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, నాయకులు బిస కరుణాకర్ రెడ్డి , యెన్నం శ్రీధర్ రెడ్డి, లంకాల సురేష్ రెడ్డి , వై. గిరి యాదవ్ , యస్. రూప్లా నాయక్ , శ్రీకాంత్ రెడ్డి, కద్తాల శ్రీధర్, నర్సింహా, శ్రీను, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన మంత్రి వాకిటి శ్రీహరి

- బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సన్మానించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 15:** తెలంగాణ ప్రభుత్వంలో పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రిగా నియమితులైన వాకిటి శ్రీహరి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం చేరుకున్న మంత్రి వాకిటి శ్రీహరిని వేదమంత్రోచ్చారణలతో పండితులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన తనకు కేటాయించిన చాంబర్ లో ప్రత్యేక పూజలు చేసి బాధ్యలు స్వీకరించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్, మర్యాదపూర్వకంగా కలిసి శ్రీహరిని సన్మానించారు.

## పాఠశాలలపై చర్య తీసుకోగలరు

- రామన్నపేటలో విద్యా వ్యాపారం చేసే పాఠశాలలపై చర్య తీసుకోవాలి
- పాఠశాలలో పుస్తకాల విక్రయాన్ని నియంత్రించాలి
- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసిల్దార్, విద్యాధికారికి వినతి పత్రం





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 16:** రామన్నపేట మండలంలో ప్రైవేటు పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విద్యాసామాగ్రి విక్రయిస్తున్న పాఠశాలలను విద్యాధికారులు సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ మరియు మండల విద్యాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటూ పాఠశాలల్లోనే విద్యాసామాగ్రిని అమ్ముతూ విద్యా వ్యాపారం చేస్తూ విచ్చలవిడిగా తల్లిదండ్రులను మోసం చేస్తున్న పాఠశాలలను జిల్లా విద్యాధికారి పరిశీలించి సీజ్ చేయాలని అన్నారు. కనీస ప్రమాణాలు లేకున్నా, విద్యార్థుల తల్లిదండ్రుల ప్రమేయం లేకుండా పాఠశాలల ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నాయని, కనీస విద్యార్హతలు లేని ఉపాధ్యాయులతో బోధన చేపిస్తూ ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న స్థానిక మండల అధికారులు చూసి చూడనట్లు వివరిస్తున్నారని మండలంలో ఫీజు రెగ్యులేటింగ్ కమిటీని నియమించి ఫీజులను నిర్ణయించాలని విద్యా వ్యాపారం చేస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పట్లచెరువు గాయత్రి, పిట్టల నవీన్ కుమార్, ఇటికాల ఉదయ్ కుమార్, చందన, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేసిన ఆవుల శ్రీధర్

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 16:** బి.ఆర్.యస్ పార్టీ రామన్నపేట మండల సోషల్ మీడియా అధ్యక్షుడు ఆవుల.శ్రీధర్ జన్మదినం సందర్భంగా వారి తండ్రి కీ,,శే,,ఆవుల.సత్యనారాయణ జ్ఞాపకార్థంగా నీర్నేముల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 6వ,తరగతి 7వ,తరగతి చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ మరియు వారికి అవసరమగు ఇతర సామాగ్రి ని అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు పొంది గ్రామానికి గొప్ప పేరును తీసుకు రావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు సుర్వీ.గణేష్,నోముల. తరుణ్ ,రాంబాబు, శాంతి కుమార్ తదితరులు ఉన్నారు....



## హై వోల్టేజ్ భయం పోయింది

- ఏళ్లుగా ఉన్న సమస్య వారం రోజుల్లోనే 11 కేవీ విద్యుత్ తీగల తొలగింపు, గ్రామస్థుల సంతోషం
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు
- సహకారం అందించిన కేశంపేట మండలం మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డికి కూడా అభినందనలు



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 15:** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాకుండా వున్న హై వోల్టేజ్ విద్యుత్ సమస్య ను వినతిపత్రం ఇచ్చిన వారం రోజుల్లోనే పరిష్కరించిన నాయకులు సంబంధిత అధికారులు. ఇండ్ల పైనుండి ఉన్న 11 కిలో వోల్ట్ విద్యుత్ తీగలు తో ప్రతిరోజు భయం భయం గుప్పెట్లో ఉండేవారు వర్షాకాలం వచ్చ సరికి భయాందోళనకు గురిచేస్తున్న పరిస్థితిలో, వెంటనే స్పందించి వారం రోజుల్లోనే సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఈ సమస్యకు ముగింపు లభించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సమస్య పరిష్కరించడంతో గ్రామస్థులు మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను అభినందిస్తూ.. సంతోషం వ్యక్తపరుస్తున్నారు.

## సాయిగూడెం పురానమానవుల ఆవాసమే...

- సాయిగూడెంలో చరిత్ర పూర్వయుగం పురావస్తువుల జాడ





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** యాదగిరి-భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామంలో కూలినగడి ఒకటి వుంది. ఆ గోడకట్టడానికి వాడిన మన్ను పాటిగడ్డ నుంచి తవ్వితెచ్చిందే. అందుకే ఆ గోడల నిండా కుండపెంకులు, రాతిముక్కలు, టెర్రకోట బొమ్మ ముక్కలు అగుపడుతుంటాయి. కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు సాయిగూడెం నివాసి హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే గణేశ్ ఈ గడిగోడలో గుర్తించిన పురావస్తువులలో ఒక అగేట్ రాతిముక్క, శాతవాహనకాలపు ఒక టెర్రకోట చిలుం ముక్క, విరిగిన ఒక సూక్ష్మ రాతియుగపు పనిముట్టు(మైక్రోలిథ్) వున్నాయి. రాతిముక్క కాలమైతే కోట్ల సంవత్సరాలుంటుంది. శాతవాహన కాలపు పురావస్తువు వయస్సు 2వేలయేండ్లు. సూక్ష్మ రాతియుగపు పనిముట్లు పదివేలయేండ్ల కిందటిది. ఈ పురావస్తువుల గురించి 'సాయిగూడెంలోని మల్లన్నగుట్ట చరిత్ర పూర్వయుగం ఆనవాళ్ళున్న తావు. ఆలేరువాగు, ఏదులవాగు దరుల్లో పాత రాతియుగం ఆనవాళ్ళు లభించాయని ఎస్.నాగభూషణరావు అనే ఆర్కియాలజిస్టు తన పీహెచ్డీ, పరిశోధన గ్రంథం 'స్టోన్ ఏజ్ కల్చర్స్ ఇన్ నల్గొండ(Stone Age Cultures in Nalgonda)లో రాసారు' అని చరిత్రబృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ వివరించారు.

## జీవితంలో వెలుగు నింపేది "విద్యయే"

- అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆదూరి కళాధర్ రాజు
- శ్రీరామగిరిలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



**తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్ 16:** జీవితానికి వెలుగు నింపేది విద్యతోనే సాధ్యమని అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆదూరి కళాధర్ రాజు అన్నారు.సోమవారం మండలంలోని శ్రీరామగిరి ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన నూతన విద్యార్థుల, విద్యార్థినుల సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మరాతి సాయిలు అధ్యక్షతన జరగగా, మాతృమూర్తులందరూ మంగళహారతి పూజా సామాగ్రితో సరస్వతి పూజలో పాల్గొన గా ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా బాసర సరస్వతి ఆలయం నుండి తెప్పించిన అక్షితలు ఆహూ తులైన మాతృమూర్తులకు గ్రామస్తులకునూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులతోపాటు పాత విద్యార్థుల కు కంకణాలు కట్టి అక్షింతలుచల్లి ఆశీర్వదించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మరాతి సాయి లు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చదువు, సంస్కారం తోపాటు ఆంగ్ల మాధ్యమంలో కూడా విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దు దిద్దుటకు ఉపాధ్యాయ బృందం కంకణ బద్దులైనారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం మా పాఠశాలలకు పంపించడం ఆనందదాయకమని మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులను అన్ని విధాల తీర్చిదిద్దు తామన్నారు. విద్యార్థులను ఆంగ్ల మాధ్యమంతో పాటు సంస్కృత శ్లోకాలు చదవటం లోను ప్రావీణ్య లను చేస్తామన్నారు. ముఖ్య అతిథి పాల్గొన్న కళాధర్ రాజు మాట్లాడుతూ, పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరూ చాలా కృషి చేస్తున్నారంటూ విద్యార్థుల పట్ల ఎంతో అభిమానం ప్రదర్శిస్తూ వాళ్లను అన్ని రంగాల్లో తీర్చిదిద్దటానికి ప్రయత్నం చేస్తున్న బృందాన్ని అలాగే ప్రధానోపా ధ్యాయులు సహకరిస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తూ, ఈ సందర్భం గా విద్యార్థిని విద్యార్థుల మాతృ మూర్తులందరూ శ్రద్ధగా బడికి పంపే ప్రయత్నం చేయాలన్నారు. స్థానిక గుడి పూజారి కట్లవై కృష్ణమూర్తి నేతృత్వంలో సరస్వతీ మాత అష్టోత్తరాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించినారు.

# దొంగ దీక్షలు మానుకో కబడ్దార్ కర్రే వెంకటయ్య

- బిఆర్ఎస్ హయాంలో ధర్నా చౌక్‌ను ఎత్తివేసిన చరిత్ర మీది
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యపై బిఆర్ఎస్ నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలి
- మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంతసేపు చెప్పిన డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఆలేరు అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారు. గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా ప్రజలను రైతుల కష్టాలను పట్టించుకోకపోగా ప్రభుత్వం మీద మరియు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మీద నిందలు వేయడం సరికాదన్నారు. మొన్న జరిగినటువంటి స్థానిక ఎమ్మెల్యే ఇంట్లో గంధ మల్ల రవి విషాదంపై తన యొక్క భార్య అప్పుల బాధ తట్టుకోలేకనే, ఈఎంఐ కట్టలేకనే బ్యాంకు నుండి నోటీసులు వచ్చాయని భయపడి ఇలా ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని సోషల్ మీడియా వేదికగా వీడియో రూపంలో మాట్లాడడం జరిగింది మరియు బ్యాంకు ఈఎంఐ నోటీసులు చూపించడం జరిగింది మరియు పోలీసు విచారణ క్షేత్రస్థాయిలో చేపడతామని, దానికి ఒక చట్టం ఉందని పోలీస్ వ్యవస్థ ఉన్నదని చెప్పడం జరిగింది. అయినా మీరు వినకుండా ఒక బీసీ బిడ్డగా , బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకుడిగా స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక లేని పోనీ నిందలు, అబండాలు వేస్తూ, వాళ్ల యొక్క ఉనికిని, పార్టీ మనుగడ ఎక్కడ కోల్పోతామో అనే భయంతో చిల్లర మాటలు మాట్లాడుతూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. వ్యక్తిగతంగా ఎదుర్కొనే దమ్ము లేక నీచ రాజకీయాలు చేస్తున్నారు.ప్రజలు వాళ్లకు బుద్ధి చెప్పిన ఇంకా అహంకారంతో మాట్లాడుతున్నారు.గతంలో 8 మెడికల్ కాలేజీలకు గాను ఏడు శంకుస్థాపనలు చేసినా గాని పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా పక్కనే ఉన్నటువంటి సూర్యాపేట మాజీ మంత్రి శంకుస్థాపనలు చేసి మెడికల్ కాలేజ్ ని కడుతున్నటువంటిది చూసి కూడా స్పందించలేనటువంటి మీరు కూడా ఇవాళ మాట్లాడుతుంటే సిగ్గు అనిపిస్తుంది. గతంలో మాజీమంత్రి హరీష్ రావుతోటి కొట్లాడలేక, మాట్లాడే దమ్ము లేక మెడికల్ కాలేజ్ ని ఇక్కడ శంకుస్థాపన చేయలేక ఇవాళ మీరు నీతులు మాట్లాడుతున్నారు. కపట ప్రేమ చూపిస్తున్నారు. ఇలా మాట్లాడుకుంటూ పోతే చాలా ఉన్నాయి. పరిపాలన చేతగాక సోయి లేక మొద్దు నిద్రలో ఉండి ఆలేరుని అన్ని విధాలుగాఆగం చేసి ఇవాళ దొంగ ప్రేమ చూపిస్తున్నట్టుగా ఉన్నది అన్నారు. ఆలేరు ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ఇవాళ మీరు మాట్లాడుతుంటే ఆలేరు ప్రజలు హాస్యాస్పదంగా ఉన్నదని అనుకుంటున్నారు. ఏ ఒక్కరోజు కూడా ప్రజలలో తిరిగి ప్రజల యొక్క కష్టాలను తెలుసుకున్నవారు కాదు. ఇవాళఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిత్యం ప్రజలలో ఉంటూ తాను కష్టపడి సంపాదించిన ప్రతి రూపాయి పేద ప్రజలకు ఖర్చు పెడుతూ, ఆదుకుంటూ, ప్రజలే తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ ఉంటూ వారి యొక్క సమస్యలను తెలుసుకుంటూ వాటిని తీరుస్తూ కష్టానష్టాలలో ఉంటున్నాడు. కాబట్టి మీరు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇంకొకసారి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మీద ఎలాంటి అవాకులు చివాకులు పేలిన గాని నిందలు వేసిన గాని మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మీకు తగిన రీతిలో గుణపాఠం చెప్తాం. వ్యక్తిగత విమర్శలు చేస్తే ఖబర్దార్. ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగం ,జిల్లా నాయకులు భుమండ్ల శ్రీనివాస్ , మోటకొండూరు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూకంటి మధు , మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్ , సీనియర్ నాయకులు ఏధుల్ల సురేందర్ రెడ్డి ,ఓబిసి మండల అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్ , ఆరెగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు పేరబోయిన కార్తీక్ , మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లతీఫ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకుష్ , యువజన కాంగ్రెస్ నాయకులు వట్టిపల్లి మధు, బాల్ద మధు, అద్దమడుగు నాగరాజు, వస్పరి శ్రీకాంత్, కొల్లూరి రంజిత్, అనిల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, మంత్రి గణేష్,ఎన్ఎస్యూఐ నాయకులు కొల్లూరి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల ప్రజారోగ్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

- అద్వాన స్థితిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని మెరుగుపరచాలి
- సిపిఎం ఆధ్వర్యంలో రామన్నపేట ప్రభుత్వాసుపత్రి పరిశీలన



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 16:** రామన్నపేట మండలం పరిసర ప్రాంతాల్లో వేలాది మందికి 50 ఏండ్ల నుండి వైద్య సౌకర్యం అందించే ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ప్రభుత్వ యంత్రాంగం, వైద్యాధికారుల నిర్లక్ష్య వైఖరి సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలోస్థానిక మండల నాయకత్వంతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలన చేసి సర్వే నిర్వహించి రోగులను సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 50 సంవత్సరాల క్రితం కట్టిన భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి పెచ్చులూడిపోతూ ప్రమాదకరంగా మారి పెచ్చులు రోగుల మీద పడుతున్నాయి. ఆసుపత్రి పరిసరాల చుట్టూ కాలుష్యం, మురికి నీరు పేరుకుపోయి రోగులు మరింత రోగాల బారిన పడుతున్న పరిస్థితి నెలకొన్నది. 22 మంది డాక్టర్లు ఉండాల్సిన హాస్పిటల్లో కేవలం నలుగురు రెగ్యులర్ డాక్టర్లు మాత్రమే ఉండడంతో రోజుకు 400 మంది పేదలు వైద్యం అందక అనేక అవస్థలు పడుతూ దూరప్రాంతాలకు వెళ్లి ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. కనీసం మంచినీటి సౌకర్యం లేక మెరుగైన శాస్త్ర సాంకేతిక వైద్య పరికరాల సౌకర్యం లేక చిన్న రోగం వచ్చిన ప్రైవేటు ఆసుపత్రికి పోయే పరిస్థితి నెలకొన్నది. గత కాలంలో రోజుకు 10 ప్రసవాలు అయ్యే పరిస్థితి నుండి నేడు నెలకు 10 ప్రసవాలు మాత్రమే అయ్యే పరిస్థితి దాపురించిందని దీనికి ప్రభుత్వం యంత్రాంగం, వైద్యాధికారులే బాధ్యత వహించాలని వెంటనే జిల్లా కలెక్టర్ సందర్శించి వంద పడకల హాస్పిటల్ నూతన భవనానికి నిధులు మంజూరు కోసం కృషి చేయాలని వెంటనే ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ప్రజలను సమీకరించి భారీ ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బలుగూరి అంజయ్య, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్,బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు పట్టణ శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, శాఖా కార్యదర్శులు పులిబిక్షం,కూనూరు మల్లేశం, శానగొండ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ జల్లెల లక్ష్మమ్మ, పండుగ రాజమల్లు, పొట్లచెరువు నాగయ్య, తుర్కపల్లి నరేష్, గట్టు జ్యోతిబసు, గుణగంటి మల్లేశం, గట్టు గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంచి ఉద్యోగిని కోల్పోయాం..ఆదుకుంటాం

- ఆ కుటుంబానికి అండగా ఉంటాం
- క్రాంతి కుమార్ కుటుంబాన్ని ఓదారుస్తున్న జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్

**తొలి అక్షరం/నర్సింహులపేట,,16జూన్:** విద్యుత్ శాఖలో మంచి ఉద్యోగిని కోల్పోయాం అని జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్ అన్నారు.డోర్నకల్ లో ఏ ఎల్ ఎం గా విధులు నిర్వహిస్తూ ప్రమాదానికి గురై మృతి చెందిన బోగి క్రాంతి కుమార్ కుటుంబాన్ని నర్సింహులపేటలో పరామర్శించి ఓదార్చారు.50కేజీల బియ్యాన్ని వారి కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి సేఫ్టీలను వాడుతూ రక్షణ చర్యలు పాటించాలని సిబ్బందికి సూచించారు.అవగాహన కల్పిస్తున్నా సిబ్బంది ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు.సిబ్బంది ఎర్త్ పైపులను వాడాలని హెచ్చరిస్తున్నా పాటించడం లేదన్నారు.ప్రతి ఒక్కరు విద్యుత్ ప్రమాదకరమని గుర్తించాలని, పొలాల్లో పశువుల వెంట కాపరులు లేకపోవడంతో అక్కడక్కడ తీగలు తెగినప్పుడు అవి విద్యుత్ షాక్ గురై మృతి చెందుతున్నాయని,పశువుల వెంట కాపరులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.ఎల్ సి తీసుకున్నప్పుడు సిబ్బంది వెంట ఎవరైనా ఉండే విధంగా ఉన్నతాధికారుల సమావేశం నిర్ణయించడం జరిగిందని తెలిపారు.ఎల్సి తీసుకునే ముందు విద్యుత్ శాఖ కల్పించిన యాప్ ను తప్పనిసరిగా వాడాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిఈ మధుసూదన్,స్థానిక లైన్ ఇన్స్పెక్టర్ కిషన్ నాయక్,లైన్ మెన్ చలమయ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



# క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కొరకు మండల స్థాయి క్రీడా పోటీలు

- రామన్నపేట ఎం.ఈ.వో. గవ్వ జ్యోతి



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 16:** క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశాల కొరకు రాష్ట్ర ప్రభుత్వం జూన్ 16 వ తేదీ నుంచి 19వ తేదీ వరకు క్రీడా పరీక్షలు (క్రీడా పోటీలు ) నిర్వహిస్తుందని అందులో భాగంగా రామన్నపేట మండల స్థాయిలో ఈ నెల 18 న. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించనున్నామని మండల విద్యాధికారిణి గవ్వ జ్యోతి తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనడానికి తేదీ: 01-09-2016 నుండి తేదీ: 31-08-2017 మధ్యలో జన్మించినవారై ఉండాలని, మరియు ఇ పోటీలలో పాల్గొనడానికి ముందుగా ఎంఈఓ ఆఫీస్ రామన్నపేట నందు ఆన్లైన్లో 17.06.2025 సాయంత్రం లోగ అప్లై చేసుకోవాలి...ఈ క్రింద తెలిపిన క్రీడలలో పోటీలు నిర్వహించబడుతాయని గవ్వ జ్యోతి తెలిపారు. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్, బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్నింగ్, షటిల్ రన్, మెడిసిన్, బాల్ పుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ అండ్ మెడికల్ టెస్ట్ నిర్వహించబడునని తెలిపారు. 18న ఉదయం 9.30 గం. లకు స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ పోటీలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యారులు సకాలంలో హాజరు కావాలని గవ్వ జ్యోతి కోరారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు అవకాశం ఉంటుందనిన్నారు. గవ్వ. జ్యోతిఎంఈఓ రామన్నపేట మనీ. పీడీ 9912779091

# పూర్తి కాలపు ఎస్టిఓను నియమించాలి

- టిఆర్టిఎఫ్ మండల అధ్యక్షుడు అజ్మీర అనిల్

**తొలి అక్షరం/మహదేవ పూర్, జూన్ 16 :** మహా దేవపూర్ ఎస్టీఓ కార్యాలయంలో పూర్తి కాలపు ఎస్టీవోను నియమించాలని మహాముత్తారం మండల టిఆర్టిఎఫ్ అధ్యక్షుడు అజ్మీర అనిల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్టిఓ కార్యాలయంలో పూర్తికాలపు ఎస్టిఓ అధికారి, లేకపోవడంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న ఎస్టిఓ అధికారి ఆఫీసులో అందుబాటులో ఉండడం లేదని ఫోన్ చేసినా స్పందించడం లేదని ఆరోపించారు. దాటవేత ధోరణి ప్రదర్శిస్తూ ఉండడం వల్ల చాలా బిల్స్ పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. దీంతో ఆర్థికంగా ఉద్యోగ ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అనిల్ తెలిపారు. తక్షణమే పూర్తి కాలపు ఎస్టీఓ ను నియమించాలని ఉన్నతాధికారులను కోరారు.

## నూతన మంత్రులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్ సోమవారం రోజున సోమాజిగూడలో కార్మిక ఉపాధి శిక్షణ కర్మాగారులు, గనుల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని వారి నివాసం కలిసారు మరియు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో పశు సంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య సంపద క్రీడల మంత్రి వాకిటి శ్రీహరిని కలిసారు. ఇరువురు మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన ఆవిష్కరణలను తెలియజేయడం కొరకే రైతు నేస్తం



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్ 16:** :వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలను రైతులకు తెలియజేయడమే కొరకే రైతు నేస్తం కార్యక్రమం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని పెద్దనాగారం,జయపురం క్లస్టర్ల లోని రైతు వేదిక కార్యాలయాల్లో రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం మరియు రైతుబరోసా విడుదల సందర్భంగా రైతులతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.పండుగ వాతావరణం లో తోరణాలను,రంగవల్లులతో రైతు వేదికలను అలంకరించారు.రైతులకు తగిన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లు రైతులు తదితరులు ఉన్నారు.

## క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

- మండల విద్యాధికారి రామ్మోహన్ రావు

**తొలి అక్షరం/నర్సింహులపేట, జూన్ 16:** :క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని నర్సింహులపేటమండల విద్యాధికారి రామ్మోహన్ రావు తెలిపారు.సోమవారం ఆయన ఒక ప్రకటన లో తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడ పాఠశాలలైన హకీంపేట,ఆదిలాబాద్,కరీంనగర్ జిల్లాలో ప్రవేశాలకు మూడవ తరగతి ఉత్తీర్ణత పొంది 4వ తరగతి చదువుతూ ఉండే విద్యార్థులు ఈనెల18వ తేదీన నర్సింహులపేట జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించే పోటీలలో పాల్గొనాలని తెలిపారు.ఇందులో పాల్గొనే విద్యార్థులు 15వ తేదీ లోపే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,రిజిస్ట్రేషన్ చేయనివారు మండల విద్యాధికారి లాగి న్ లో 17వ తేదీ వరకు విద్యార్థులు రెండు పాస్ పోటోలు,జనన ధృవీకరణ పత్రాలు,విద్యా అర్హత పత్రం,మూడో తరగతి ప్రోగ్రెస్ కార్డు,ఆధార్ కార్డు,కుల ధ్రువీకరణ తీసుకుని ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని కోరారు.








## కాకతీయ స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని తాత నగర్లో నూతనంగా ఏర్పాటు చేసిన కాకతీయ స్కూల్ ను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిగా హాజరై ప్రారంబించారు.వారు మాట్లాడుతు విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి అని కోరారు. అనంతరం కాకతీయ పాఠశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ పాఠశాల చైర్మన్ సీతారాం రెడ్డి, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ రాజేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్ శర్మ, పాఠశాల డైరెక్టర్స్ నరేందర్, బాలరాజు, సంతోషి, శశి కాంత్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, తల్లి దండ్రులు పాల్గొన్నారు

## నల్ల బెల్లం పట్టిక అమితే కఠిన చర్యలు తప్పవు

- నల్ల బెల్లం పట్టివేత
- ముగ్గురిపై కేసు నమోదు
- ఎస్సై మాలోత్ సురేష్

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్16:** రెండు బస్తాల నల్ల బెల్లం,ఐదు బస్తాల పటికీ పట్టుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు నర్సింహులపేట ఎస్ఐ మాలోత్ సురేష్ తెలిపారు.సోమవారం ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని లాలి తండాలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన నిషేధిత నల్ల బెల్లం, పటికీ స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు.అక్రమ వ్యాపారాలపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. మండలంలో ఎవరైనా అక్రమంగా బెల్లం పట్టిక గుడుంబా అమ్మితే పోలీసు వారికి సమాచారం ఇవ్వండి

## రైతు నేస్తం కార్యక్రమానికి హాజరైన జడ్పీ సీఈవో



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 16:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రైతు నేస్తం వెల్లంకి రైతు వేదిక లో జరిగిన కార్యక్రమానికి జెడ్పీ సీఈవో ముఖ్యఅతిథిగా హాజరైనారు ఇందిరమ్మ ఇండ్లపై వెల్లంకి గ్రామంలోరివ్యూ మీటింగ్ నిర్వహించినారు అనంతరం నర్సరీలను రామన్నపేట ఎంపీడీవో యాకూబ్ నాయక్‌తో కలిసి పరిశీలించినారురామన్నపేట మండల కేంద్రంలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమానికి రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్అగ్రికల్చర్ ఆఫీసర్ ఎజాజ్ అలీ ఖాన్ ఏపిమ్. రాంప్రసాద్ఏ ఈ ఓ లు మాజీ ప్రజా ప్రతినిధులు రైతులు మహిళా సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రైవేట్ పాఠశాల వ్యానులను ఆపిన గ్రామ ప్రజలు

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 16:**రామన్నపేట మండలం ఎన్నారం గ్రామంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలను కాదని ప్రైవేట్ పాఠశాలకు పంపుతున్నారు దీంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు రాక తక్కువ సంఖ్య పిల్లలతో పాఠశాల ఎట్లా నడపాలని ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలతో చర్చించారు కొంతమంది గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో సంఖ్యను పెంచాలని ప్రైవేట్ పాఠశాల వ్యానును ఆపారు



# టైమ్స్ కళాశాల విద్యార్థుల రాష్ట్ర ర్యాంకులు కైవసం

- విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో భువనగిరి పట్టణంలోని టైమ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర ప్రథమ ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ బొటనీ వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీసీ మొదటి సంవత్సరం విభాగంలో లిఖిత 468/470 రాష్ట్ర ప్రథమ స్థానం, గీతిక 468,/ 470 రాష్ట్ర ప్రథమ స్థానం, బైపీసీలో మొదటి సంవత్సరం ఇఫాద్ కౌసర్ 438/440 రాష్ట్ర ప్రథమ స్థానం,ఆఫ్రిన్ బైపిసి మొదటి సంవత్సరం 437/440 రాష్ట్ర ద్వితీయ స్థానం, తో మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న ఏకైక సంస్థ టైమ్స్ కళాశాలని అన్నారు. టైమ్స్ కళాశాలలో క్రమశిక్షణతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తల్లిదండ్రులు టైమ్స్ కళాశాలలో చేర్పించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్మెంట్ డైరెక్టర్ అవినాష్ రాయి అధ్యాపకుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ కంచ కట్టయ్య యాది సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** సైన్స్ మనిషి స్వర్గీయ కంచ కట్టయ్య యాది సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సోమవారం రోజు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో కంచ కట్టయ్య యాది సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీర్ల అయిలయ్య పాల్గొని కంచ అయిలయ్యతో కలసి,కంచ కట్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏర్పటు చేసిన సభలో పాల్గొన్నారు. కంచ కట్టయ్య రాసిన నేను హిందువునా అనే పుస్తకం రాష్ట్రంతో పాటు దేశంలో ఒక చర్చగా మారిందని, కంచ కట్టయ్య ,కంచ అయిలయ్య ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుతరని అన్నారు. మూఢ నమ్మకాలు వద్దు సైన్స్ ముద్దు అనే దిశగా ప్రయాణించి అందరికి ఆదర్శంగా ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం ఆయన పేరు మీద పాటశాలను ఏర్పాటు చేసి ఎంతో మంది విద్యార్థులకు సైన్స్ పైన, ఇంగ్లీషు పైన మంచి అవగాహన కల్పించి ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్ళటం చాలా గొప్పగా ఉందన్నారు. ఈ సందర్భంలో కంచ కట్టయ్య మరణించడం చాలా బాధాకరమన్నారు.కంచ కట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## పది లోపు అడ్మిషన్స్ ఉన్న పాఠశాలలను తక్షణమే మూసివేయాలి

- ప్రభుత్వ పాఠశాల పేరెంట్ రామన్నపేట నోముల శంకర్
- వెంకి పెండ్లి సుబ్బి సావుకు వచ్చినట్లు ఉంది



**తొలి అక్షరం/రామన్నపేట:** ఎంపీ యుపిఎస్ ఇస్కిల్లా బస్సు 10 ఊర్ల ఎంపీపీ ఎస్ లను 4 ఊర్ల జెడ్ పి హెచ్ ఎస్ లను మూతపెడుతుంది. ఇది ఎంత వరకు న్యాయం. ఒక ఊరిలో స్కూల్ నిలబడాలి అంటే 14 స్కూల్స్ మూతబడాలా? వాస్తవానికి మండలంలో లక్ష్మాపురం శోభనాద్రిపురం నిదానపల్లి బాచుప్పల తుర్కపల్లి కుంకుడు పాముల రామన్నపేట ఇంకొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువ విద్యార్థుల సంఖ్య పదిలోపు ఉండడం దేనికి సంకేతం ఇస్తుంది ఉపాధ్యాయులు చానా ఉన్నత చదువు చదివినారుకానీ తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూల్లో మోజుతో గురుకుల పాఠశాలల మోజుతో కన్నతల్లి లాంటి ప్రభుత్వ పాఠశాలలను మార్చినారు ప్రభుత్వం ఎంతో గొప్పగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యొక్క విద్యా విధానాలు మెరుగుపరుస్తుంటేవిద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు రెండు జతల బట్టలు పుస్తకాలు వారికి కావలసిన వైద్యం అందిస్తూ ఉంటే తల్లిదండ్రులుప్రైవేట్ స్కూల్లో మోజుతో విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారు కొంతమంది ఉపాధ్యాయులు బెల్లు బెల్లు బిల్లు బిల్లు ఇల్లు ఇల్లు అన్నట్లుగా మండలంలో ఉండడం ద్వారా రోజురోజుకు ఆ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడం జరుగుతుందిప్రభుత్వం పది లోపు అడ్మిషన్లు ఉన్న విద్యార్థుల పాఠశాలలను గుర్తించి ఆ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించి దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విలీనం చేయాలని గతంలో ప్రభుత్వ పాఠశాల అంటే ఎంతో నమ్మకంతో పాటు విశ్వాసం ఉండేది నేడు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్న తల్లిదండ్రులకు మాత్రం ప్రభుత్వం ఇచ్చే అన్ని రకాల పథకాలు కావాలి కానీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాఠశాల వద్దు అన్నట్లుగా ఉంది నేటికైనా తల్లిదండ్రులు వారి యొక్క మనసులను మార్చుకొని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బతికించాలని ప్రతినిత్యం పాఠశాలను సందర్శించివిద్యార్థుల యొక్క సృజనాత్మకతను ఉపాధ్యాయులు తీసుకొచ్చే విధంగా వారికి సహకరించి సరియైన సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపినారు

## రైతు నేస్తం కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో నిర్వహింస్తున్న వీడియో కాన్ఫరెన్స్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,జిల్లా కలెక్టర్ హనుమంత రావు ,ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు నేస్తంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన అంశాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.ట్రాక్టర్ పై రైతులతో కలసి రైతు వేదిక వద్దకు వెళ్లారు.అనంతరం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనం వెంటనే పూర్తి చేయాలని సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకి వినతి పత్రం అందజేయడం జరిగింది. గత 2017 సంవత్సరం నాడు శంకుస్థాపన చేసి నేటికీ ఎనిమిది సంవత్సరాలు అవుతుంది. కాంట్రాక్టర్ ల నిర్లక్ష్యం వల్లే జాప్యం జరుగుతుంది. ఇంకా నిర్లక్ష్యం చేస్తే శిథిలావస్థకు అయ్యే అవకాశం ఉందని కోరుతూ త్వరగా జిల్లా కలెక్టర్ పెండింగ్లో ఉన్నటువంటి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రారంభించి స్టడీ సర్కిల్ సెంటర్ కోచింగ్ సెంటర్ స్కిల్ డెవలప్మెంట్ గ్రంథాలయం మరియు అంబేద్కర్ ఆడిటోరియంలను ప్రజల్లోకి అందుబాటులోకి తేవాలని కలెక్టర్ ని కోరడం జరిగింది. కలెక్టర్ ని కలిసిన వారిలో సీనియర్ అడ్వాకేట్ నాగరం అంజయ్య,డివిఎంసి మెంబర్ బర్రె సుదర్శన్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగా చందు, తదితరులు పాల్గొన్నారు.ద

# ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు రాయితీ కల్పిస్తూ జిల్లా విద్యాధికారి ఉత్తర్వులు

- ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూన్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో గుర్తింపు పొందిన ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలన్న ఉత్తర్వులను జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ జారీ చేశారు. ఈ ఉత్తర్వులు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు కోరిన ఫలితంగా ఈ ఆర్డర్ కాపీని జారీ చేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని స్పష్టం చేశారు. ఈ చర్య పత్రికా వర్గాల్లో ఆనందోత్సాహాలను కలిగించింది. ప్రభుత్వం మరియు విద్యాశాఖ జర్నలిస్టుల సేవలను గౌరవిస్తూ వారిని సామాజికంగా, ఆర్థికంగా ప్రోత్సహించేందుకు ఉపకరిస్తుందని మొహమ్మద్ షానూర్ బాబా తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ ఈ విధంగా జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో రాయితీ కల్పిస్తూ ఆర్డర్ ఇచ్చినందుకు జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణకి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీ జే యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, కార్యవర్గ సభ్యులు అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్, సత్యం, రషీద్, సిరిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యాట ప్రవీణ్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు

- కార్యక్రమంలో పాల్గొన్న కొప్పుల హరిదీప్ రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంపల్లెర్ల గ్రామానికి చెందిన యాట ప్రవీణ్ ముదిరాజ్ 30 వ పుట్టినరోజు వేడుకలు కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి ప్రవీణ్ కి శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి ఆయనకు తినిపించారు. దండు ప్రసన్న, యాట మల్లేష్,నారబోయిన రాజు,అరే నరేష్,దండు మల్లేష్, దండు నవీన్, మటూరి సాయి, సృజన్,ఉదేశ్,నర్సింహ, మహేష్, సాయి,శశికుమార్,మత్యగిరి, పాల్గొన్నారు.



# జన సేవకుడు పెద్దపురం దక్కిన గౌరవం.. డాక్టరేట్ పురస్కారం

● మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్ మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ హర్యానా వారు డాక్టరేట్ అందజేత

● ఒకటిన్నర దశాబ్దాల సేవకు గుర్తింపు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 16:** దశాబ్దాల సేవకు గుర్తింపుతో పెద్దపురం నరసింహకు డాక్టరేట్ ఇచ్చి సత్కరించిన యూనివర్సిటీ 15 సంవత్సరాలుగా పుట్టిన బిడ్డ నుండి పండు ముసలి వాళ్ల వరకు నిరంతరం సేవ చేస్తూ ముందు వరసలో ఉన్న సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం భానూర్ వాసిపెద్దపురం నరసింహకు మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ డాక్టరేట్ ఇచ్చి సత్కరించారు. సమాజంలో ప్రజల కోసం సేవ చేస్తున్న వారిని గుర్తించి అవార్డులు ఇస్తామని యూనివర్సిటీ ప్రకటించింది. పెద్దపురం నరసింహ తమ గ్రామంలో కష్టం ఉన్న వాళ్లకు నేనున్నానని ధైర్యం చెప్పి ముందు వరుసలో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న సేవా దృక్పది అని గుర్తించారు. గ్రామంలో తన బాధ్యతగా ప్రభుత్వ పెన్షన్లు రాని పేద వృద్ధులకు నెలనెల పెన్షన్లు తన సొంత డబ్బులు ఇస్తూ తమకు అండగా తన సేవా దృక్పథాన్ని చూపించారు. గ్రామంలో పేదలు ఎవరైనా చనిపోతే పదివేల రూపాయలు అంత్యక్రియలకు ఖర్చు తాను ఎక్కడున్నా ఆ కుటుంబానికి చేర్చడంలో కుటుంబానికి పెద్దదిక్కుగా మారుతున్నారు. గ్రామంలో పేద ఆడపడుచుల పెళ్లిళ్లకు పుస్తే మట్టే లతో పాటు తన ఫంక్షన్ హాల్ ఉచితంగా ఒక్క రూపాయి చార్జి తీసుకోకుండా ఇవ్వడంలో తనకు తానే సాటి అని నిరూపించారు. ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకోవాలని లక్ష్యంతో సొంత నిధులతో పిల్లలకు వృద్ధులకు మహిళలకు యువకులకు అనేక సేవా కార్యక్రమాలలో ముందు వరసలో ఉంటూ గ్రామస్తులచే శభాష్ అనిపించుకున్నారు. పేద విద్యార్థులకు పుస్తకాలు ఫీజులు చెల్లిస్తూ పిల్లల బంగారు భవిష్యత్తుకు తాను బాటలు వేస్తున్నారు. నిరుపేదలు ఇల్లు కడితే దానికి సంబంధించిన ఫర్నిచర్, ఇటుక సిమెంట్ వంటివి ఇప్పించడంలో తోడ్పడుతూ పలువురికి ఆదర్శంగా నిలిచారు. తనకు ఉన్న దాంట్లో పది రూపాయలు పేదలకు ఇవ్వాలని నిత్యం తాను నమ్మిన సిద్ధాంతాన్ని పలువురికి చెబుతూ ఎంతో మంది యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.కరోనా సమయంలో చార్జీలకు బీహార్ చత్తీస్గడ్ హర్యానా రాజస్థాన్ కూలీలకు తాను ఉండడానికి షెల్టర్ సదుపాయం ఏర్పాటు చేసి వారికి భోజనం ఏర్పాట్లు చూసి కరోనా సమయంలో వారికి అండగా ఉన్నారు. వివిధ రాష్ట్రాల వారిని తన సొంత డబ్బులతో వెహికల్స్ ను అరేంజ్ చేసి తమ ప్రాంతాలకు పంపించి మానవత్వాన్ని చూపించారు. పలు రంగాల్లో తాను ఎదగడంతోపాటు నలుగురికి సాయం చేస్తూ నలుగురిని తన బాటలో నడిపించడంలో సక్సెస్ అయ్యారు. జర్నలిస్టుగా పినాకిని మీడియా అందించిన ఉత్తమ జర్నలిస్టు 2025 అవార్డు రవీంద్రభారతిలో అందుకొన్నారు. భారత్ జయహెూ చైర్మన్ గా పలు కథనాల ద్వారా ప్రభుత్వానికి కనువిప్పు కలిగించారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జాతీయ ఉపాధ్యక్షుడిగా జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తునే జర్నలిస్టులకు ఏ ఆపద వచ్చినా తాను అండగా నిలిచారు. శ్రీలంక నేపాల్ బంగ్లాదేశ్ మయన్మార్ లాంటి దేశాలకు జర్నలిస్టుల కోసం యూనియన్ చేస్తున్నటువంటి కార్యక్రమాలు తెలిపారు. సినిమా నిర్మాతగా డిస్ట్రిబ్యూటర్ గా సినిమా రంగ కార్మికుల సమస్యలపై పోరాటాలు చేశారు. ఇవన్నీ చేస్తూనే సమాజంలో జరుగుతున్న చెడును తనకున్న రంగాల నుండి దూరం చేయాలన్న తపనతో పనిచేస్తున్న పెద్దపురం నరసింహను డాక్టరేట్ వరించడంతో పలువురు హర్షిస్తున్నారు. ఈ అవార్డుతో తన బాధ్య తను మరింత పెంచిందంటూ తన సేవలను మరింత విస్తృతంగా చేసేందుకు తన మిత్రులు, శ్రేయోభిలాషులు తనకు తోడుగా ఉండాలని అవార్డు లభించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.





# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలకు సాకారం: ఎమ్మెల్యే

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 16:** మహబూబాబాద్ మండలం, పర్వతగిరి గ్రామ,సొమ్ల తండాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్.అర్హులైన లబ్ధిదారుల ఇళ్లకు పూజ కార్యక్రమం చేసి,పనులను ప్రారంభించారు.నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్థితిగతులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డా మురళీ నాయక్ .ఎన్నో ఏళ్లుగా అద్దె గృహాల్లో ఉంటున్న మాకు సొంత ఇల్లు సహకారం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి,ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపి తమ కృతజ్ఞత చాటుకోన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పట్టించుకోని పేదలకు న్యాయం చేయడం మా లక్ష్యమని,ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కల సాకారం కావాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.గతంలో ఎన్నో వాగ్దానాలు చేశారుగానీ, అమలు చేయలేదు. కానీ ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిజమైన సంక్షేమ పాలన అమలవుతోంది అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అనేక పథకాల అమలుకు ముందుకు సాగుతోందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి నాణ్యమైన, పక్కా ఇళ్లు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇళ్లను మంజూరు చేసి ప్రతి అర్హుడికి ఇళ్లు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారుల దగ్గర డబ్బులు వసూలు చేశారని తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమం





ముఖ్యమంత్రితో మాట్లాడుతున్న మహిళా రైతు అజ్మీర ద్వాలీ

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 16:** రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు, రాష్ట్రవ్యాప్తంగా (1031) రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేశారు, జిల్లాలో నూతనంగా (35) రైతు వేదికలలో ప్రారంభించారు, మహబూబాబాద్ మండలం, జమండ్లపల్లి,చంద్రు తండాకు చెందిన అజ్మీర ద్వాలీ,భర్త కీమ్యా,అనే మహిళ రైతుతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి , మాట్లాడి తను సాగు చేస్తున్న వివరాలు అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా ద్వాలీ మాట్లాడుతూ తనకు ప్రభుత్వం కల్పించిన రైతు రుణమాఫీ కింద 1 లక్ష 65, 509 వేల రూపాయలు రుణమాఫీ అయిందని, రైతు భరోసా కింద 12 వేలు తన ఖాతాలో జమ చేసినందుకు ముఖ్యమంత్రి కి, ఆర్థిక శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, ప్రభుత్వానికి ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు,ఏటిగడ్డతండా రైతు వేదిక నుండి జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె వీరబ్రహ్మాచారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఎం.విజయనిర్మల, జిల్లా హార్టికల్చర్ అధికారి జి.మరియన్న, ఏవో ఎన్.తిరుపతి రెడ్డి, ఆయిల్ ఫెడ్ మెంబర్ కృష్ణారెడ్డి, స్థానిక తహసిల్దార్ రాజేశ్వరరావు, రైతులు సత్తిరెడ్డి, రవి, బుచ్చిరెడ్డి, సిబ్బంది పూజిత, సాయి ప్రకాష్, రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

● హనుమకొండ జిల్లా సిఐటియు అధ్యక్షులు ఉప్పలయ్యలి




**తొలి అక్షరం/కాజీపేట:** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ లతో ప్రయోజనం లేదని సీఐటీయూ హన్మకొండ జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య అన్నారు. లేబర్ కోడ్ లను నిరసిస్తూ జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కాజీపేట ఇంపీరియల్ కాలనీలో సోమవారం కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మండల కమిటీ ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టీ.ఉప్పలయ్య హాజరై మాట్లాడుతూ కార్మిక వర్గం 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయం కార్మికులను బానిసలుగా మార్చడమే అన్నారు. కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిన మోడీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. వరంగల్ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మృతి చెందిన మున్సిపల్ కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇస్తామని తీర్మానం చేసినా ఇప్పటివరకు పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు ఆర్. కోటేశ్వర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరికెళ్ల వెంకటస్వామి నాయకులు సతీష్, భాస్కర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి:

# జిల్లా కలెక్టర్అద్వైత్ కుమార్ సింగ్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 16:** ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారీ లతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఎలేంద్ర తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.గార్ల మండలం చిన్నకిష్టాపురం గ్రామానికి చెందిన జ్యోతి తనకు ఉండడానికి ఇల్లు లేదని తనకు ఉన్న ఇంటి స్థలంలో గ్రీన్ మ్యాట్ వేసుకొని ఉంటున్నాని తనకు ఇంతకుముందే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినదని ఆన్ లైన్ లో చూపిస్తుందని నాకు ఎటువంటి మంజూరు కాలేదని దయచేసి నా పరిస్థితిని అర్థం చేసుకొని నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.నెల్లికుదురు మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన బండారి ఉప్పలయ్య మరికొంత మంది రైతులు గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు చెరువు గండ్లు పడి తూము దగ్గరలో ఉన్న మత్తడి పూర్తిగా తెగిపోవడంతో దాని క్రింద ఉన్న మా పొలాలలో ఇసుక మేటలు ఏర్పడ్డాయి. ఇంతకు ముందు ఎన్ని మార్లు దరఖాస్తులు ఇచ్చునా ఫలితం లేదని, ఇప్పటికైనా అట్టి ఇసుక మేటలు తొలగించి మత్తడి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.మహబూబాబాద్ మండలం ఆమన్ గల్ గ్రామ శివారు గుండాలగడ్డ తండా వాసులు తాము తండా లో మంచినీటి కోసం ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసుకున్న చేతి పంపును, డ్రైనేజీని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి ఇంటినిర్మాణం చేపట్టి తండా వాసులకు ఇబ్బందులు కలగచేస్తున్నారని, దాని వల్ల తండా వాసులకు ఇబ్బందులు కలుగుతున్నాయని చేతిపంపు, డ్రైనేజీ యదాస్థితి లో కల్పించి ప్రజల భాదలు తొలగించాలని కోరారు.ఈ విధంగా ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబందించి (97) దరఖాస్తులను వివిధ శాఖ అధికారులకు తగు చర్యలకై ఆదేశించారు.ఈ ప్రజావాణి లో డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, డి.పి.ఓ హరిప్రసాద్, డి.హెచ్.ఓ మరియన్న, బి.సి సంక్షేమ అధికారి నరసింహస్వామి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, మైనారిటీ అధికారి శ్రీనివాస రావు, ఎంప్లాయ్ మెంట్ అధికారి రజిత, ఎల్.డి.ఎం సత్యనారాయణ మూర్తి, డి.ఈ.ఓ డాక్టర్ ఎ.రవీందర్,కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్, ఇతర జిల్లా అధికారులు, మండల అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నారాయణ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ తనిఖీ

- పాఠశాల పేరుతో గల నోట్ పుస్తకాల విక్రయం
- కమర్షియల్ బిల్డింగ్ కు స్కూల్ బిల్డింగ్ అనుమతి ఎలా వచ్చిందో అర్థం కాని పరిస్థితి
- ఎస్ఎఫ్ఐ రంగా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్
- కమర్షియల్ బిల్డింగ్ లో పాఠశాల అనుమతి ఎలా?
- ప్లాట్‌ను చూపించి ఆట స్థలం అని చెప్పిన వైనం, కనీస వసతులు లేని ఆట స్థలం
- ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడానికి గల కారణమేమిటో..!
- ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్







**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 16:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోనీ నారాయణ పాఠశాల లో విద్యార్థులా దగ్గర మాట్లాడిన ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠ్యపుస్తకాలు మరియు నోట్ పుస్తకాలు ఇక్కడే కొనాలి అని ఒత్తిడి చేస్తున్నారు అని అన్నారు. మరియు పాఠశాలలోనే యూనిఫామ్ కూడా అమ్ముతున్నారు. దీని వలన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. కాబట్టి విద్యా అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు తగిన న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు. నారాయణ పాఠశాల ఒక కమర్షియల్ బిల్డింగ్ లో పాఠశాల నడపడానికి అనుమతి ఎలా ఇచ్చారో విద్యా అధికారులు చెప్పాలి. ఆ బిల్డింగ్ పైన చూసినట్లయితే కమర్షియల్ బిల్డింగ్ అని రాసుంది మరి అధికారులు అనుమతి ఎలా ఇచ్చారు అన్నది అర్థం కాని పరిస్థితి. ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు, మంచి మౌలిక వసతులు, మరియు నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పుకుంటాయి. కానీ, ఈ సౌకర్యాల పేరుతో వసూలు చేసే అధిక ఫీజులు తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. ఫీజులలో ట్యూషన్ ఫీజు మాత్రమే కాకుండా, ప్రవేశ రుసుము, రవాణా రుసుము, కార్యకలాప రుసుము, మరియు నోట్‌బుక్స్, యూనిఫామ్‌లు, పుస్తకాల కోసం అదనపు ఖర్చులు కూడా ఉంటాయి. ఈ ఖర్చులు మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయ కుటుంబాలకు భరించలేని స్థాయిలో ఉంటాయి. **నోట్‌బుక్స్ ఖర్చు – ఒక ఆందోళన** ప్రైవేట్ పాఠశాల తరచూ విద్యార్థులకు నోట్‌బుక్స్, పుస్తకాలు, మరియు ఇతర అవసరమైన సామగ్రిని తమ స్కూల్ నుండి మాత్రమే కొనుగోలు చేయమని బలవంతం చేస్తాయి. ఈ నోట్‌బుక్స్ ధరలు సాధారణ మార్కెట్ ధరల కంటే చాలా ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు, ఒక సాధారణ నోట్‌బుక్ మార్కెట్‌లో రూ. 50 ఉంటే, స్కూల్ అందించే నోట్ బుక్ రూ. 100 లేదా అంతకంటే ఎక్కు వ ధరకు అమ్మ బడుతుంది. ఇం దులో స్కూల్ లోగో లేదా బ్రాండ్ పేరు ఉంటు oదని చెప్పి, అధిక ధరను సమర్థించుకుంటాయి. ఈ విధానం తల్లిదం డ్రులకు అనవ సర ఖర్చును తప్పనిసరి చేస్తుంది. కనీస ఆట స్థలం లేని నారాయణ పాఠశాల ఏదో చిన్న ప్లాట్ లో ఉంటూ దీన్ని ఆట స్థలం అని చెప్పడం జరిగింది మరి దీనికి అధికారులు ఎలా స్పందించారో అర్థం కాని తీరు. పాఠశాలలో ఏదో చిన్నచిన్న బాత్రూంలో తప్ప ఒక పాఠశాల ఉండవల సిన బాత్రూంలు మాత్రమే ఇక్కడ లేవు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తక్షణ మే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ కార్యదర్శి శివశంకర్, వినయ్, అశోక్, తరుణ్, రాజులు పాల్గొన్నారు.





# చెరువు కట్ట మరమ్మత్తు పనుల పరిశీలిన

**• మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 16:** మహబూబాబాద్ మండల కేంద్రంలో ఉన్న అయోధ్య గ్రామ చెరువు కట్ట మొన్న కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో చెరువుకు గండి పడి చెరువు కట్ట పూర్తిగా ధ్వంసం అయింది. దీంతో చుట్టుపక్కల ఉన్న పొలాలలోకి మట్టి చేరి తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అంతేకాకుండా వర్షాకాలం ఆరంభమై తొలకరి జల్లులు కురుస్తున్నయి కావున ఎమ్మెల్యే ప్రత్యేకంగా అయోధ్య గ్రామానికి చెందిన చెరువు కట్ట వద్దకు వెళ్లి దాని మరమ్మతు పనులు ఏ దశకు వచ్చాయి అని పరిశీలించారు. అక్కడున్న అధికారులకు ఎమ్మెల్యే వర్షాకాలం వరదల వల్ల మరల ఎలాంటి ఇబ్బందులు పడకూడదు చెరువు కట్ట పనులు త్వరగా పూర్తిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాలకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు జిల్లా నాయకులు మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు యోగా సాధన చేయాలి

**• జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో**

**అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ**




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 16:** జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వన్ ఎర్త్, వన్ హెల్త్ " థీమ్‌లి తో ఘనంగా నిర్వహించబడనుందని దేశవ్యాప్తంగా లక్షల మంది ప్రజలు యోగా సాధనలో పాల్గొని ఆరోగ్యవంతమైన జీవనశైలికి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా వైద్యాధికారి డా.రవి రాథోడ్ అన్నారు. సోమవారం జిల్లా ఐ.డి.ఓ.సి లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ను జిల్లా వైద్యాధికారి డా.రవి రాథోడ్ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ పౌరులందరిని యోగా సాధనలో భాగస్వామ్యం కావాలని, దినసరి ఆచరణలో యోగా ద్వారా ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ ఓకే ప్రసాద్ కె.వి.రాజు సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ సిసి అనిల్ కుమార్,డిపిఓ నీలోహన, డిపిఎం ఆయుష్, శ్రవణ్ కుమార్ యోగ ఇన్స్పెక్టర్ కమల్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ ధర్నా జయప్రదం చేయండి

**• బి విజయ సారథి, సాదుల శ్రీనివాస్,**

**మండల వెంకన్న, కొత్తపల్లి రవి పిలుపు**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 16:** ఆపరేషన్ కగార్ ను రద్దు చేయాలని కోరుతూ జూన్ 17 నేడు చలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి, సిపిఎం జిల్లా కార్యదర్శి రాష్ట్ర నాయకుడు మండల వెంకన్న, కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. చలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద ధర్నాను జయప్రదం చేయాలని అంబేద్కర్ విగ్రహం దగ్గర చలో హైదరాబాద్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి విజయ సారథి, సాదుల శ్రీనివాస్, మండల వెంకన్న, కొత్తపల్లి రవి లు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అమిత్షాల ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను గిరిజనులు చంపుతున్నారన్నారు. ఆపరేషన్ వెంటనే ఆపివేయాలి అన్నారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమాయకులను చంపుతుందన్నారు. వెంటనే ఆపరేషన్ కగారును ఆపివేయాలి అన్నారు ఆపరేషన్ నువ్వు ఆపివేయాలని కోరుతూ రేపు ఇందిరా పార్క్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహిస్తున్నట్లు ఈ ధర్నాకు వేలాదిమంది వామపక్ష నేతలు కదలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, ఆకుల రాజు, రేషపల్లి నవీన్, గుణగంటి రాజన్న, హాలావత్ లింగ్య నాయక్ , గుజ్జ దేవేందర్, నందగిరి వెంకటేశ్వర్లు, మదర్, సూర్యం, చింతకుంట్ల వెంకన్న, మేక వీరన్న, వరిపల్లి వెంకన్న, భాస్కర్ రెడ్డి, సమ్మెట రాజమౌళి, నందగిరి వెంకటేశ్వర్లు, సూర్యం, పాపయ్య, మేక వీరన్న, చైతన్య, గౌని వెంకన్న, తొండ మాధవి తదితరులు పాల్గొన్నారు.



# కుంగ్ - ఫు కరాటే పోటీలలో రానిస్తున్న గ్రామీణ విద్యార్థులు

**• గ్రామీణ స్థాయి నుండి నేషనల్ స్థాయి వరకు ఉత్తమ ప్రతిభ**

**• స్కూల్ లెవల్ టాటా రత్న కప్‌లో న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థుల హవా**





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 16:** గ్రామీణ స్థాయి నుండి ఏకంగా నేషనల్ స్థాయిలో పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ చాటుతున్నారు. షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు కసుకుర్తి రాహుల్, కసుకుర్తి చైతన్య, గౌండ్ల నిత్విక్ గౌడ్ లు..వివరాల్లోకి వెళితే షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కోచ్, మాస్టర్స్ బాల్ రాజ్ శిష్యరికంలో రాటుడదేలిన అహ్మద్ ఖాన్ ( బ్రూస్లీ )ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూ ప్రతి ఈవెంట్ లో పాల్గొంటు డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి నుండి ఏకంగా నేషనల్ స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొని అనేక పథకాలు పొందటమే కాకుండా షీల్డ్ లు సన్మానాలు పొందటం జరిగింది. ఇటీవలే నేషనల్ ఛాంపియన్ లో కూడా పాల్గొని బంగారు పథకాలు కూడా పొందారు. ఇందులో ముఖ్యంగా అన్నదమ్ములు రాహుల్, చైతన్య లు, వీరితో పాటు గౌండ్ల నిత్విక్ గౌడ్ లు ఇటీవల నిర్వహించిన తెలంగాణ ఛాంపియన్ స్కూల్ లెవల్ టాటా రత్న కప్ లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచడం తో పాటు నిర్వాహకులు, స్కూల్స్,టీచర్స్,పేరెంట్స్ తోటి పోటి దారుల హృదయాల్లో చోటు సంపాదించారు. ఉత్తమంగా తీర్చిదిద్దిన మాస్టర్ అహ్మద్ ఖాన్ ను ట్రైనర్ బాల్ రాజ్, పేరెంట్స్, ఉపాధ్యాయులు, విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, కుంపు కరాటే విద్య నేర్చుకోవడం వల్ల విద్యార్థులు, మానసికంగా, శారీరకంగా, ఆత్మస్థైర్యం కోల్పోకుండా మనోధైర్యంగా ఉంటారనితెలిపారు. అదేవిధంగా, విద్యార్థినికి శిక్షణ ఇచ్చినటువంటి న్యూ పవర్ కుంగ్-ఫు అహ్మద్ ఖాన్ లను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నారు.

# రైతు నేస్తాలకు అండగా ప్రతి రైతు ఖాతాలోకి రైతు భరోసా

**• రైతు నేస్తంతో - ప్రతి రైతుకు ఆర్థిక సహాయం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం మరో అడుగు ముందుకేస్తున్న శుభ వేళ**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 16:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్. అధిక పంట ఒచ్చేలా నాణ్యమైన ఇన్‌పుట్‌లు మరియు సేవలను సకాలంలో పొందేందుకు వీలుగా, పంట కాలంలో పెట్టుబడిని అందించి సాగుదారులకు మద్దతు ఇవ్వడం. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బన్నీ లాల్, బలరాజ్ గౌడ్,ఇబ్రహీం, రఘు గౌడ్,రవీందర్ రెడ్డి ఇతర పెద్దలు అధికారులు రైతులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**• కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 16:** ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి రైతునేస్తం కార్యక్రమంను ప్రారంభించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తాన్ని సీఎం రేవంత్ రెడ్డి మొదలుపెట్టారు. రైతునేస్తం ద్వారా రైతులకు ఎన్నో విషయాలు తెలుస్తున్నాయని, వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సభకు వివిధ ప్రాంతాలకు చెందిన 1500మంది రైతులు హాజరయ్యారు.






# వెల్లుల్లలో రైతు నేస్తం కార్యక్రమం

**తొలి అక్షరం/కోరుట్ల జూన్ 16:** మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రా మంలో రైతు నేస్తం కార్యక్రమం రై తు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన ప్రారంభోత్సవ కార్య క్రమంలో పాల్గొన్న మెట్ పల్లి వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూ న గోవర్ధన్ మరియు వ్యవసాయ అధికారిని దీపిక, వ్యవసాయ మా ర్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధ ర్,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, రైతులు,గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి వెడల్పుకై వినతి పత్రం అందజేత



**తొలి అక్షరం/కోరుట్ల జూన్ 16:** మెటుపల్లి పట్టణంలోని వెల్లుల్ల గ్రామానికి వెళ్ళే మార్గంలో బ్రిడ్జి ద గ్గర గత 2, 3 సంవత్సరాల నుండి ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయి. బ్రిడ్జి వెడల్పు తక్కువ గా ఉండడం వలన చీకట్లో వెళ్ళే వాహనాలు ప్రమాదాలకు గురి అ వుతున్నాయి. బ్రిడ్జి వెడల్పు పెరిగి న యెడల ప్రమాదాలు జరిగే అవ కాశం చాలా వరకు నివారించవ చ్చును. కావున మెట్ పల్లి మరియు పరిసర ప్రాంత ప్రజల దృష్ట్యా మెట్ పల్లి నుండి వెల్లుల్ల వెళ్ళే మార్గం లో ఉన్న బ్రిడ్జి వెడల్పు పెంచగలర ని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కి వినతి పత్రం ఇచ్చిన మెట్ పల్లి పట్టణ 7వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్,ఇట్టి కార్యక్రమంలో ఖయూ మ్ మరియు రాజగోపాల్ పాల్గొన్నారు

# ఎంఎల్ఏ వివేక్‌కు కేబినెట్‌లో స్థానం కలిపించినందుకు పలువురికి పాలాభిషేకం



**తొలి అక్షరం/భీమారం జూన్ 16:** మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కొక్కుల నరేష్ , బూనేని సుధాకర్ , బానోత్ విజయ్ లు చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కేబినెట్ లో స్థానం కలిపించినందుకు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో భీమారం మండల నాయకులు తోట శ్రీరాములు, వేల్పుల శ్రీనివాస్, సూరం శ్యామ్ సుందర్ ,కోట రమేష్ , కోట రాజేష్, జనగామ తిరుపతి, దుర్గం సంపత్,గట్టయ్య మహిళా నాయకురాలు జాడి రమాదేవి, జనగామ సుమలత తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పిటల్‌లో ఉచిత యోగ శిక్షణ

**తొలి అక్షరం/భూపాలపల్లి, జూన్ 16:** రాబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి ఆదేశాలతో సింగరేణి ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ పద్మజ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ డాక్టర్లకు మరియు సిబ్బందికి యోగ ట్రేనర్ భాగం సీతామహాలక్ష్మి యోగా శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ తరగతులు ఈనెల 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు నిర్వహించబడతాయని సీతా మహాలక్ష్మి తెలిపారు.



# భూకబ్జాదారుల ఆగడాలకు బలైపోయిన దళితుడు

- పోలేపాక కుమారస్వామి శవంతో న్యాయం చేయాలని ధర్నా
- భూకబ్జాదారులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్
- నాయుడు పెట్రోల్ పంపు వద్ద ఖమ్మం రోడ్డుపై భారీగా నిలిచిన వాహనాలు
- పోలీసులతో దళిత సంఘాల నాయకుల వాగ్వాదం
- తహసిల్దార్,ఏసీపి హామీలతో ధర్నా విరమణ



**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి(మహేందర్), జూన్16:** భూకబ్జాదారుల ఆగడాలకు బలైన పోలేపాక కుమారస్వామి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, ఆయన మృతదేహంతో దళిత సంఘాల నాయకులు వరంగల్‌లోని నాయుడు పెట్రోల్ పంపు జంక్షన్ వద్ద సోమవారం భారీ ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కారణంగా దాదాపు పది కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.పోలేపాక కుమారస్వామి మృతికి కారణమైన వారినీ కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నాయకులు కలకోటి మహేందర్,సంఘి ఏలేందర్,మాదాసి సురేష్‌లతో పాటు బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.విషయం తెలుసుకున్న మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్,మామునూరు సీఐ ఒంటేరు రమేష్ సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులను శాంతింపజేయడానికి ప్రయత్నించారు.అయితే దళితుడైన కుమారస్వామి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు అక్కడి నుండి కదిలేది లేదని దళిత నాయకులు బాధిత కుటుంబ సభ్యులు భీష్మించి కూర్చున్నారు. "వీ వాంట్ జస్టిస్", "బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి", "ఖబర్దార్ భూకబ్జాదారులారా" అంటూ నినాదాలు చేస్తూ ఆందోళనను ఉధృతం చేశారు.జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ.... ఉర్సు కరీమాబాద్ ప్రాంతంలోని తాళ్ల పద్మావతి కాలేజీ వద్ద నిరుపేద దళితుడైన పోలేపాక కుమారస్వామికి ఆరున్నర ఎకరాల భూమి ఉందని తెలిపారు.అందులో ఐదు ఎకరాలు విక్రయించగా, మిగిలిన ఎకరన్నర భూమిని భూకబ్జాదారులు ఆక్రమించుకొని కబ్జాకు పాల్పడ్డారని ఆరోపించారు. అంతేకాకుండా, బాధితుడిని కులం పేరుతో దూషించి,గదిలో బంధించి కొట్టారని, చంపుతామని బెదిరించి భయభ్రాంతులకు గురి చేశారని పేర్కొన్నారు. ఈ వేధింపులతో గత వారం రోజుల క్రితం కుమారస్వామి పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకున్నారని 80 శాతం కాలిన గాయాలతో సోమవారం మరణించారని చెప్పారు.ఆయన మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పరిస్థితి చేయి దాటిపోయే ప్రమాదం ఉండటంతో, సమాచారం అందుకున్న మట్టేవాడ ఏసీపి నందిరాం నాయక్,ఖిలా వరంగల్ తహసిల్దార్ బండి నాగేశ్వరావు సంఘటన స్థలానికి చేరుకున్నారు.ఆందోళనకారులను శాంతింప జేసి, బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.ఈ కార్యక్రమంలో దళిత,ప్రజాసంఘాల నాయకులు బస్కే నాగరాజు,జన్ను అనిల్ కుమార్,మంద నవీన్, కేడల ప్రసాద్,రాచర్ల బాలరాజు,వేల్పుగొండ నర్సింగరావు, పోలేపాక మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# చార్ ధామ్ యాత్రలో ఆధ్యాత్మిక పయనం









**- కేదార్నాథ్ జ్యోతి లింగం పునీతులైన భక్తులు:**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం), జూన్16:** ప్రముఖ చార్ ధామ్ యాత్రలో భాగంగా మూడోవ దర్శన క్షేత్రమైన కేదార్నాథ్ జ్యోతి లింగ తొర్రూర్ కు చెందిన భక్తుల బృందం ఉత్తరకాండ లో హిమాలయ పర్వతాలలో 22 కిలోమీటర్స్ పాదయాత్ర చేసి సోమవారం దివ్యంగా దర్శించుకున్నారు. నర్కుటి అబ్బ స్వామి,తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో ప్రతినిధి పస్తం సాంబ,తూర్పాటి శివగోపాల్,నర్కుటి మద్దయ్యల ఆధ్వర్యంలో ఈ భక్తుల బృందం కేదార్నాథ్ జ్యోతి లింగం శివయ్యని దర్శించుకుని పునీతులైయారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఒక్క హిందువు కేదార్నాథ్ లో కొలువై ఉన్న శివయ్యని దర్శించుకోవాలని పిలుపునిచ్చారు.జీవితంలో ఒకసారైనా ఈ పవిత్ర యాత్రను చేసి పుణ్యాన్ని పొందాలని వారు ఆకాంక్షించారు.ఈ యాత్ర ద్వారా తమకు అద్భుతమైన అనుభూతి కలిగిందని, శివయ్య ఆశీస్సులు లభించాయని వారు ఆనందం వ్యక్తం చేశారు.ఈ ఆధ్యాత్మిక యాత్రలో తూర్పాటి పున్నం వెంకన్న, ఆయన ధర్మపత్ని తూర్పాటి పద్మ, మిరియాల వెంకన్న, కొండపల్లి నరసింహ,నర్కుటి లక్ష్మీపతి, ఉర శివాజీ, తూర్పాటి శివగోపాల్, ఆయన ధర్మపత్ని తూర్పాటి వెంకటమ్మ, తూర్పాటి శీను,ఆయన ధర్మపత్ని తూర్పాటి ఉమాదేవి, కొండపల్లి హేమలత, నర్కుటి మద్దయ్య, ఆయన ధర్మపత్ని నర్కుటి స్వాతి, పస్తం సాంబ, ఆయన ధర్మపత్ని పస్తం లక్ష్మీసార, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్‌కి వినతి

**- పాల్గొన్న వివిధ సంఘాల రాష్ట్ర నాయకులు**

**తొలి అక్షరం/హైదరాబాద్ జూన్ 16:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా వికలాంగుల సహాయ పరికరాలు మంజూరు చేయాలని నిర్ణయించారు, కాని07.06.2025 నుండి 18.06.2025 తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసిన వారికి మాత్రమే పరికరాలు మంజూరు చేస్తామని నిర్ణయం చేయడం సరైంది కాదు. కేవలం 11 రోజుల వ్యవధిలో దరఖా స్తుకు అవసరం అయిన సర్టిఫికెట్స్ తీసుకోవడం సాధ్యం కాదనే విషయాన్ని అధికారులు గుర్తించాలి. అధికారులు దరఖాస్తు చేసుకోవడానికి కనీసం 30 రోజుల సమయం అయిన ఇవ్వాలి. 11 రోజుల కాలపరిమితి పెట్టడం అంటే లబ్ధిదారులకు అన్యా యం జరిగే అవకాశం ఉంది.ఆన్లైన్ లో దరఖాస్తు చేయాలనే నిబంధన వలన గ్రామీణ ప్రాంతంలో ఉన్న వికలాంగులకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉంది.దరఖాస్తులు ఆన్లైన్ తో పాటు ఆఫ్ లైన్ లో కూడా స్వీకరించేందుకు చర్యలు తీసుకోవాలి.తక్షణమే ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ను సవరించాలని, దరఖాస్తు గడువు కనీసం జూన్ 30 వరకు పొడగించాలని, అఫ్ లైన్ ద్వార కూడ అప్లికేషన్ తీసుకోవాలని కోరడం జరిగింది. అందుకు చైర్మన్ సానుకూలంగా స్పందించి గడువు తేదిని పెంచుతామని మ గుత్తికొండ, ఎన్ పి ఆర్ డి వెంకట్, రాజలక్ష్మి,యశోద తదితరులు ఉన్నారు.

# సింగరేణి అధికారుల పిఆర్పి చెల్లించండి: సిఎంఓఏఐ

**- పిఆర్పి చెల్లించాలని ఆర్జీ1అధికారుల నిరసన**

**తొలి అక్షరం/గోదావరిఖని: జూన్16:** ఆర్జీ1 ఏరియా అధికారుల సంఘం ఆద్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. పలు సమస్యలు పరిష్కరించాలని ఏరియా జనరల్ మేనేజర్ డి లలిత్ కుమార్ కి మెమోరాండం అందజేశారు. అధికారుల వేతనాలలో భాగమైన 2022-23 పిఆర్పి చెల్లింపు, కోల్ ఇండియాలో 2023-24 పిఆర్పి చెల్లింపుకు సంభందించి ఉత్తర్వులు కూడా వెలువరించడం, ఉచిత విద్యుత్తు, ఐఐటి/ఐఐఎం ఫిజురీయింబర్స్‌మెంట్, 2007-14 పిఆర్పి, పారదర్శకమైన పదోన్నతి పాలసీ, బదిలీలు మరియు ఇతర సమస్యల పరిష్కారంలో యాజమాన్య జాప్యంపై నిరసన తెలిపారు. 23లోపు సమస్యలు పరిష్కరించాలని, లేదంటే జూన్ 24నుండి నల్ల బ్యాడ్జీలు ధరించడం, రిలే నిరాహార దీక్షలు చేయడం, రూల్స్ ప్రకారం పని చేయడం వంటి నిరసన తప్పదని హెచ్చరించారు. ఆర్జీ1 అధికారుల సంఘం ప్రెసిడెంట్ బి. మల్లేశం, జనరల్ సెక్రెటరీ కోలా మల్లేశం, వైస్ ప్రెసిడెంట్ డా" విష్ణు మూర్తి, అంజయ్య, దామోదర్, అన్వేష్, ఏరియా లోని అధికారులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.



# పేదలకు,దివ్యాంగులకు శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ సేవలు

- నిత్యావసర సరుకుల అందజేత
- అంధ శ్రవణ్ కుమార్‌కు ఆసరా
- శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు)జూన్16:** పేదలకు, దివ్యాంగులకు తమవంతుగా సహాయం చేస్తున్నామని శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి అన్నారు.శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ప్రతి నెల నిర్వహించే సేవా కార్యక్రమాలలో భాగంగా సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి సోమవారం అంధులైన శ్రవణ్ కుమార్‌కు నిత్యావసర వస్తువులను అందజేశారు.తమ సంస్థ ద్వారా ఆయనకు అవసరమైన వస్తువులు,వంట సామగ్రి,దుస్తులు, దుప్పట్లను అందించినట్లు సంధ్యారాణి తెలిపారు.ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ..ముందు ముందు తమ సంస్థ కార్యకలాపాలను విస్తరించేందుకు కృషి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు.శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ సమాజ సేవలో తమ నిబద్ధతను చాటుకుంటూ, నిస్వార్థ సేవతో పలువురికి అండగా నిలుస్తోంది అని అన్నారు.భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి, మరింత మందికి చేరువ కావాలని ఆకాంక్షిస్తునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రమణ,లక్ష్మి పాల్గొన్నారు.

